# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 19 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 18/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఒకే వేదికపై ముగ్గురు ముఖ్యమంత్రులు..



జైలులో వల్లభనేని వంశీని పరామర్శించిన...

# వైఎస్ జగన్..

- జరిగిన పరిణామాల గురించి వంశీని అడిగి తెలుసుకున్న జగన్
- పేర్నినాని, కొడాలి నానికి అనుమతి నిరాకరించారు అధికారులు
- వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు..
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోతుంది
- కేసు పెట్టలేదని సత్యవర్ధనే కోర్టుకు చెప్పాడు..
- సత్యవర్ధన్ వాంగ్మూలం కూడా నమోదు చేశారు..
- వంశీపై తప్పుడు కేసులు నమోదు చేసినట్లు జగన్ ఆరోపణలు

2లో

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు వైఎస్ జగన్ జైలు వద్దకు వస్తుండటంతో వైఎస్సార్‌సీపీ నేతలు భారీగా తరలి వస్తున్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వంశీని పరామర్శించేందుకు మంగళవారం ఉదయం విజయవాడ సబ్ జైలుకు వెళ్లారు..

విజయవాడ జిల్లా జైలులో వల్లభనేని వంశీని పరామర్శించారు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్. ములాఖత్‌లో వైఎస్ జగన్ వంశీని కలిశారు. జరిగిన పరిణామాల గురించి జగన్ వంశీని అడిగి తెలుసుకుంటున్నారు. కిడ్నాప్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీని ములాఖత్‌కు పేర్నినాని, కొడాలి నానికి అనుమతి నిరాకరించారు అధికారులు. భద్రతా కారణాలతో అనుమతి ఇవ్వలేదు అధికారులు. ములాఖత్ ముగిశాక బయటకు వచ్చి వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోతుందని, కేసు

## సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో ... సైబరాబాద్ పోలీసుల..

# ముందంజ..!!

### సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యం..!!

- తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం
- గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం
- ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారు
- ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు
- నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది
- వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి
- సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి..
- డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి
- సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది
- సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి
- అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి
- సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది
- సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం
- 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం
- రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో 'షీల్డ్ 2025 సదస్సు జరుగుతోంది.

**హైదరాబాద్:** సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన 'షీల్డ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా

# అర్ధరాత్రి వేళ నిర్ణయాలా..!

### : సీఈసీ ఎంపికపై రాహుల్

**తదుపరి ఎన్నికల కమిషనర్ ఎంపికకు కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాలకు అభ్యంతరాల నివేదికను అందించాం**

- ఇది మన ఎన్నికల ప్రక్రియపై కోట్లాది ప్రజల్లోని ఆందోళనలను తీవ్రతరం చేసింది
- ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుంది
- మోదీ సర్కారు తీసుకున్న నిర్ణయం సరికాదు' అని రాహుల్ రాసుకొచ్చారు

భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్ నియమితులైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఎంపికపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలు అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'తదుపరి ఎన్నికల కమిషనర్ ఎంపికకు కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాలకు అభ్యంతరాల నివేదికను అందించాం. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఎంపిక చేసే ప్రక్రియ. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తూ.. అర్ధరాత్రి వేళ నూతన సీఈసీని ఎంపిక చేశారు. ఇది మన ఎన్నికల ప్రక్రియపై కోట్లాది ప్రజల్లోని ఆందోళన



లను తీవ్రతరం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుంది. ఈ క్రమంలో మోదీ సర్కారు తీసుకున్న నిర్ణయం సరికాదు' అని రాహుల్ రాసుకొచ్చారు. భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా

..2వ పేజీలో





ఏపీలోని వర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల

# నియామకం

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల

**అమరావతి:** ఏపీలోని పలు వర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆంధ్రా వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర ఆచార్యునిగా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం ప్రసాద్.. వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. యోగి వేమన వర్సిటీకి వీసీగా ప్రొఫెసర్‌గా పి.ప్రకాశ్‌బాబును నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన హెచ్‌సీయూ, స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్‌లో బయోటెక్నాలజీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు.

రాయలసీమ వర్సిటీ – వెంకట బసవరావు
అనంతపురం జేఎన్టీయూ – హెచ్.సుదర్శనరావు
తిరుమల పద్మావతి మహిళా వర్సిటీ – ఉమ
మచిలీపట్నం కృష్ణా వర్సిటీ – కె.రాంజీ
ఆదికవి నన్నయ వర్సిటీ – ప్రసన్న శ్రీ
విక్రమ సింహపురి వర్సిటీ – అల్లం శ్రీనివాసరావు

## వైస్ చైర్మన్ ఎన్నిక.. తుని మున్సిపల్ కార్యాలయం వద్ద..

# ఉద్రిక్తత..!!


### కోరం లేకపోవడంతో వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది

**వైకాపా కౌన్సిలర్లను మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కిడ్నాప్ చేశారని తెదేపా నేతలు ఆరోపణలు**

తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా... కాకినాడ జిల్లా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. వరుసగా రెండోరోజూ కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడిన నేపథ్యంలో విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎక్స్ అఫీషియో సభ్యురాలితో కలిపి మొత్తం 29 మంది పాల్గొనాల్సి ఉండగా.. నేడు కేవలం 10 మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు. మరోవైపు కోరం లేకపోవడంతో పాలకొండ నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక కూడా వాయిదా పడింది. సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

- **కౌన్సిలర్లకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం లేదు**
- వైకాపా కౌన్సిలర్లలో ఎక్కువ మంది తమకే మద్దతిస్తారు
- తుని మున్సిపాలిటీ పరిధిలో సెక్షన్ 163 (2) అమలు చేస్తున్నారు
- సభలు, సమావేశాలు, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం


**తుని:** కాకినాడ జిల్లా తుని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో అక్కడికి చేరుకున్న వైకాపా కౌన్సిలర్లను తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో వారు వెనుదిరిగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంటికి వెళ్లారు. సోమవారం కోరం లేకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన నేపథ్యంలో నేడు మరోసారి నిర్వహించనున్నారు. ఇప్పటికే జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అక్కడికి చేరుకున్నారు. తెదేపా శ్రేణులు భారీగా తరలి రావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. వైకాపా కౌన్సిలర్లను మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కిడ్నాప్ చేశారని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు. కౌన్సిలర్లకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం లేదన్నారు. వైకాపా కౌన్సిలర్లలో ఎక్కువ మంది తమకే మద్దతిస్తారని చెబుతున్నారు. మరోవైపు 'చలో తుని'కి దాడిశెట్టి రాజా పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి అనుమతి లేదని హెచ్చరించారు. తుని మున్సి



పాలిటీ పరిధిలో సెక్షన్ 163 (2) అమలు చేస్తున్నారు. సభలు, సమావేశాలు, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో అనుచరులతో కారులో తుని వెళ్తున్న వైకాపా నేత ముద్రగడ పద్మనాభరెడ్డి, మాజీ ఎంపీ వంగా గీతను పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపారు. సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

# అభిమాని కోసం ఆగిన తెదేపా అధినేత

**తిరుపతిలో ఐటీసీఎక్స్-2025 సదస్సులో పాల్గొని తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు.. తిరుగు ప్రయాణంలో మంగళం దారిలో తెల్లని జుట్టుతో నిల్చున్న వ్యక్తిని చూసి, ఒక్కసారిగా తన వాహనాన్ని ఆపాలని డ్రైవర్‌ను ఆదేశించారు.**



**తిరుపతి :** తిరుపతిలో ఐటీసీఎక్స్-2025 సదస్సులో పాల్గొని తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు.. తిరుగు ప్రయాణంలో మంగళం దారిలో తెల్లని జుట్టుతో నిల్చున్న వ్యక్తిని చూసి, ఒక్కసారిగా తన వాహనాన్ని ఆపాలని డ్రైవర్‌ను ఆదేశించారు. కారు అద్దం కిందకు దించి ఆ వ్యక్తిని దగ్గరకు పిలిచి 'ఏం బాషా.. బాగున్నావా, ఆరోగ్యం బాగుందా?' అని కుశల ప్రశ్నలు వేశారు. ఈ పరిణామంతో మంగళం సమీపంలోని శేషాచలనగర్‌కు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త ఎస్‌ఏ అజీజ్‌బాషా చలించిపోయారు. '40 ఏళ్లుగా చంద్రబాబుకు నేను తెలుసు. ఆయన్ను చూసేందుకు వచ్చినా, భద్రతా కారణాలతో రోడ్డు పక్కన నిలబడిపోయా. అయినా నన్ను గుర్తుపట్టి పలకరించారు. ఈ జన్మకిది చాలు' అంటూ బాషా ఉద్వేగానికి లోనయ్యారు.

## సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్

# పోలీసుల ముందంజ

**(మొదటిపేజి తరువాయి)** 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారు. ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి " అని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. "సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది" అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. "సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం" అని వివరించారు.

# అర్ధరాత్రి వేళ నిర్ణయాలా..!

**(మొదటిపేజి తరువాయి)** జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. మోదీ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఖరారు చేసింది. ఈ కమిటీలో ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభ్యులుగా ఉన్నారు. సీఈసీ, ఈసీ పదవులకు ఎంపిక చేసిన పేర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేయగా ఆమె ఆమోదం తెలిపారు. కొత్త చట్టం ప్రకారం సీఈసీని నియమించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 19న విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణ ముగిసే వరకు కొత్త సీఈసీపై నిర్ణయాన్ని వాయిదావేయాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సూచించినట్లు సమాచారం.


## జైలులో వల్లభనేని వంశీని పరామర్శించిన

# వైఎస్ జగన్..

**(మొదటిపేజి తరువాయి)** పెట్టలేదని సత్యవర్ధనే కోర్టుకు చెప్పాడని అన్నారు. సత్యవర్ధన్ వాంగ్మూలం కూడా నమోదు చేశారన్నారు. వంశీపై కావాలనే తప్పుడు కేసులు నమోదు చేసినట్లు జగన్ ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు జైలు వద్దకు భారీగా చేరుకోవడంతో భారీ భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు. బారికేడ్లు ఉంచి 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

# బడిపంతులుగా మారిన కర్నూలు ఎంపీ..

**ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తాను లెక్చరర్ గా పని చేసిన కళాశాలకు ఎం.పి హెూదాలో రావడం ఆనందంగా ఉందన్నారు. లెక్చరర్ గా ఉద్యోగం మానేసిన తర్వాత సంవత్సరం పాటు బాధపడ్డానన్నారు.ఇంటర్ లో కెమిస్ట్రీ సబ్జెక్టులో ఫెయిల్ ఆయన తాను , కెమిస్ట్రీ సబ్జెక్టు పై ఇష్టంతో కష్టపడి చదివి కెమిస్ట్రీ లెక్చరర్ అయ్యానన్నారు.ఇక విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.**




కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు చాక్ పీస్ పట్టుకొని క్లాస్ రూంలో కాసేపు పాఠాలు చెప్పారు.ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కలశాల వార్షికోత్సవం లో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. అయితే ఎం.పి గతంలో ఈ కళాశాల లో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేసారు.లెక్చరర్ గా ఉన్న సమయంలో తాను పాటలు చెప్పిన క్లాస్ రూమ్ ను సందర్శించిన ఆయన అనంతరం కాసేపు పాఠాలు చెప్పి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తాను లెక్చరర్ గా పని చేసిన కళాశాలకు ఎం.పి హెూదాలో రావడం ఆనందంగా ఉందన్నారు. లెక్చరర్ గా ఉద్యోగం మానేసిన తర్వాత సంవత్సరం పాటు బాధపడ్డానన్నారు.ఇంటర్ లో కెమిస్ట్రీ సబ్జెక్టులో ఫెయిల్ ఆయన తాను , కెమిస్ట్రీ సబ్జెక్టు పై ఇష్టంతో కష్టపడి చదివి కెమిస్ట్రీ లెక్చరర్ అయ్యానన్నారు.ఇక విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.

# ఒకే వేదికపై ముగ్గురు ముఖ్యమంత్రులు..

**ఆధ్యాత్మిక నగరంలో అతిపెద్ద అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం..**

తిరుపతి అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనానికి వేదికైంది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ కు ఆతిథ్యం ఇచ్చింది. ఏపీ సీఎం



చంద్రబాబుతో పాటు మహారాష్ట్ర సీఎం పడ్నవీష్, గోవా సీఎం ప్రమోద సావంత్ హాజరైన సమ్మేళనం మూడు రోజుల పాటు జరగనుంది. ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కాగా ఆలయాలపై చర్చలు, ప్రదర్శనలు, వర్క్ షాపులు జరుగుతున్నాయి. దాదాపు 57 దేశాల్లోని 1600 దేవాలయాలను ఒకే వేదికకు అనుసంధానం చేస్తూ ఏర్పాట్లు చేశారు. టెంపుల్ సిటీ లో జరుగుతున్న అతి పెద్ద ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ లో పలు అంశాలపై చర్చ జరగనుంది. ఆలయాల స్థిరత్వం, పునరుత్పాదక శక్తి, ఆలయ పాలన, ఆలయాల ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ సొల్యూషన్స్ వంటి అంశాలపై చర్చా గోష్టి జరగనుంది. వందకు పైగా ఆలయాలకు చెందిన ప్రతినిధులు, ట్రస్టీలు, వర్చువల్ గా మరో 1600 కు పైనా పాల్గొనేలా ఏర్పాట్లు జరిగాయి. కన్వెన్షన్ ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన ఆలయాల ప్రతినిధులు, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వీఐపీల భద్రత కు పెద్ద పీట వేసిన అధికార యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహిస్తోంది. ఇక మూడు రోజుల పాటు జరిగే కన్వేషన్ పలు కీలక నిర్ణయాలను తీసుకోనుంది. ఆలయాల పరిరక్షణ, పాలన వ్యవహారాలు, ఆలయ ఆర్థిక వ్యవస్థ, అమలు చేస్తున్న విధానాలపై వర్క్ షాప్ లో ప్రధాన చర్చ జరగనుంది.


## బ్యాంకు సిబ్బంది తీరుతో...

# విసిగిపోయిన రైతులు..

### ఏం చేశారో తెలుసా..?

**ఆదిలాబాద్ రూరల్ మండలం యాపలగూడ గ్రామానికి చెందిన రైతు నల్ల విలాస్, నక్కల జగదీష్ , జిల్లాల మోహన్ లకు చెందిన అకౌంట్లలో ఆ డబ్బులు జమ కాలేదు. దీంతో ఏడాదిగా పంట సొమ్ము కోసం తిరిగి తిరిగి అలసిపోయారు రైతులు. చివరికి ఆరా తీస్తే అసలు విషయం బయటపడింది. దీంతో బ్యాంకు అధికారులు తమకు న్యాయం చేయాలని బ్యాంకులో బైఠాయించి ఆందోళన చేపట్టారు.**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రైతులు వినూత్న నిరసన చేపట్టారు. బ్యాంకు సిబ్బంది తీరును నిరసిస్తూ చొక్కాలు తీసేసి.. బ్యాంకులో బైఠాయించి, అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఒకటి కాదు రెండు కాదు నాలుగు గంటల పాటు అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను తెలిపారు రైతులు. తమ అకౌంట్లలలో ఉన్న డబ్బులను ఎస్బీఐ బ్యాంకు అధికారులు రుణమాపి వడ్డీ కింద మాయం చేశారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. బ్యాంకులో రైతులు బైఠాయించి నిరసన తెలుపడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు బ్యాంక్ సిబ్బంది, కస్టమర్లు. అసలింతకు ఏం జరిగిందంటే.. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం వడూర్ గ్రామానికి చెందిన జిల్లెల మోహన్ అనే రైతుకు ఆదిలాబాద్ ఎస్బీఐ బ్యాంకులో అకౌంట్ ఉంది. గత ఏడాది పత్తి అమ్మిన డబ్బులను ఆధార్ అనుసందానం కారణంగా పోస్ట్ ఆఫీస్ అకౌంట్‌కు బదిలీ చేసింది సీసీఐ. అయితే, అప్పటి ఆదిలాబాద్ పోస్ట్ ఆఫీస్ మేనేజర్ విజయ్ జాదవ్ రైతుల అకౌంట్లలలో జమ అయిన డబ్బులను మాయం చేసి సైబర్ క్రైమ్ కు పాల్పడ్డాడు. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన



సైబర్ క్రైమ్ పోలీసులు రైతుల అకౌంట్లను ఫ్రీజ్ చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా జోక్యంతో ఆ ఫ్రీజ్ అయిన అకౌంట్ల నుండి పత్తి డబ్బులను బాధిత రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది పోస్టల్ శాఖ. అయితే ఆదిలాబాద్ రూరల్ మండలం యాపలగూడ గ్రామానికి చెందిన రైతు నల్ల విలాస్, నక్కల జగదీష్ , జిల్లాల మోహన్ లకు చెందిన అకౌంట్లలో ఆ డబ్బులు జమ కాలేదు. దీంతో ఏడాదిగా పంట సొమ్ము కోసం తిరిగి తిరిగి అలసిపోయారు రైతులు. చివరికి ఆరా తీస్తే అసలు విషయం బయటపడింది. వారి సొమ్ము గతంలో తీసుకున్న రుణానికి వడ్డీ కింద జమ చేసుకున్నారు బ్యాంక్ అధికారులు. దీంతో ఏ చేయాలో తెలియక న్యాయం కోసం.. ఇదిగో ఇలా ఆదిలాబాద్ ఎస్బీఐ బ్యాంకులో అర్ధనగ్న ప్రదర్శనకు దిగారు. గత ఏడాది సీసీఐ నుండి పత్తి డబ్బులు రైతు మోహన్ కు లక్ష రూపాయలు, విలాస్ కు 76,000 లు, నక్కల జగదీష్ కు రూ. 2 లక్షలు రావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు తమకు న్యాయం చేయాలని బ్యాంకులో బైఠాయించి ఆందోళన చేపట్టారు. నాలుగు గంటల ఆందోళన అనంతరం ఎట్టకేలకు స్పందించిన బ్యాంక్ మేనేజర్ ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులను ఒప్పించడంతో ఆందోళన విరమించారు రైతులు.

# వంశీ ఏ తప్పూ చేయలేదు..

**ఇది చంద్రబాబు కుట్ర: వైఎస్ జగన్**

**విజయవాడ :** వల్లభనేని వంశీ అరెస్ట్.. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్‌కు అద్దం పడుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఇదంతా వంశీపై కక్షతో చంద్రబాబు చేస్తున్న కుట్ర అని మండిపడ్డారాయన. మంగళవారం విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసులు పెట్టిన కేసు ఏంటి?.




టీడీపీ ఫిర్యాదులో ఎక్కడా వల్లభనేని వంశీ పేరు లేదు. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని టీడీపీ ఆఫీస్‌లో పని చేసే సత్యవర్ధన్ చెప్పారు. పట్టాభి, ఆయన అనుచరులు కలిసి ఓ ఎస్సీ నేతపై దాడి చేశారు. అయినా వంశీపై తప్పుడు కేసులు పెట్టారు. పట్టాభి రెచ్చగొట్టడం వల్లే గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగింది. వంశీని రెచ్చగొట్టేలా పట్టాభి నీచంగా మాట్లాడారు. పట్టాభిని చంద్రబాబే పంపించి గన్నవరంలో దాడి చేయించారు. మంగళగిరికి సత్యవర్ధన్‌ను పిలిపించుకుని మరో ఫిర్యాదు చేయించారు. ఆ కేసులోనూ ఎక్కడా వంశీ పేరు లేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే వంశీని టార్గెట్ చేశారు. కేసు మళ్లీ రీ ఓపెన్ చేశారు. సత్యవర్ధన్ నుంచి మరోసారి స్టేట్‌మెంట్ తీసున్నారు. అందులోనూ వంశీ తప్పు లేదని చెప్పారు. దీంతో గన్నవరం టీడీపీ కార్యాలయం తగలబెట్టే ప్రయత్నం చేశారని, ఆ కార్యాలయం ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిందని వంశీపై చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు. టీడీపీ కార్యాలయం తగలబడింది లేదు.. ఆ కార్యాలయం ఎస్సీ,ఎస్టీలకు సంబంధించింది కాదు. వంశీపై చంద్రబాబు కక్ష గట్టి తప్పుడు కేసులు పెట్టించారు. వంశీకి బెయిల్ రాకూడదని చంద్రబాబు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించారు. మరో నెలల తరబడి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారు. మరో 44 మంది వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టారు.

**వంశీ ఎలాంటి తప్పు చేయలేదు.. ఫాల్స్ కేసులు పెట్టారు..!**

**రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు...** ఈ రోజు వంశీని అరెస్ట్ చేసిన తీరు, ఆయన మీద పెట్టిన తప్పుడు కేసు నిజంగా రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతిభద్రతలకు అద్దం పడుతోంది. వంశీని అరెస్ట్ చేసిన తీరు ఒకసారి గమనించినట్లయితే అతి దారుణమైన లా అండ్ ఆర్డర్ బ్రేక్ డౌన్ కనిపిస్తోంది. ఈ కేసులో గన్నవరం టీడీపీ కార్యాలయంలో దాడి జరిగిందని చెప్పి ఫిర్యాదు చేసిన సత్యవర్థన్ అనే వ్యక్తి గన్నవరం టీడీపీ ఆఫీస్ లో పనిచేస్తున్న ఈ వ్యక్తి సాక్షాత్తు తానే జడ్జ్ గారి సమక్షంలో, జడ్జ్ గారు ఇచ్చిన సమన్లతో, పోలీసుల నుంచి సమన్లు అందుకుని, న్యాయస్థానం ముందుకు వచ్చి జడ్జ్ గారి ముందు హాజరై వాగ్మూలం ఇచ్చారు. ఆ వాగ్మూలంలో ఆయన వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినప్పటికీ కూడా వంశీపై తప్పుడు కేసును బనాయించారు.

**ఇదీ కేసు చరిత్ర...** 2023, ఫిబ్రవరి 19న మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో పట్టాభి అనే వ్యక్తితో వంశీపై భరించలేని విధంగా చంద్రబాబు బూతులు తట్టించారు. మర్నాడు ఫిబ్రవరి 20న చంద్రబాబు నేరుగా గన్నవరంకు పట్టాభిని పంపారు. అక్కడ పట్టాభి మళ్ళీ ప్రెస్ మీట్ పెట్టి వల్లభనేని వంశీని తిట్టారు. అ తర్వాత అక్కణ్నుంచి ఒక ప్రదర్శనగా వెళ్లి వైయస్సార్‌సీపీ కార్యాలయం చేరుకుని అక్కడ, శీనయ్య అనే దళిత సర్పంచ్‌పై దాడి చేశారు. దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన గన్నవరం సీఐ కనకారావుపైనా టీడీపీ మూకలు దాడి చేశాయి. పట్టాభి, ఆయన అనుయాయులు సీఐ కనకారావు తల పగలగొట్టారు. ఆ ఘటన తర్వాత పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. అయితే అప్పుడు మేమే అధికారంలో ఉన్నా ఏకపక్షంగా వ్యవహరించలేదు. పోలీసులు సుమోటోగా తెలుగుదేశం వారితో పాటు వైయస్ఆర్ సీపీ వారిపైనా కూడా కేసులు పెట్టారు. అందులో ఎక్కడా వల్లభనేని వంశీ పేరు లేదు. కారణం వంశీ ఘటనా స్థలంలో లేరు. కుట్రపూరితంగా.. ఇది జరిగిన రెండు రోజుల తరువాత గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో డీటీపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న సత్యవర్థన్ అనే దళిత యువకుడిని మంగళగిరిలోని టీడీపీ ఆఫీస్ కు చంద్రబాబు మనుషులు పిలిపించారు. అక్కడ సత్యవర్థన్ తో తెల్లకాగితంపై సంతకం తీసుకుని మరో ఫిర్యాదు ఇప్పించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఆ కేసులోనూ ఎక్కడా వంశీ పేరు లేదు. కారణం వంశీ ఆ ఘటనా స్థలంలో లేరు కాబట్టి. 2023 ఫిబ్రవరి 23న పోలీసులు సత్యవర్థన్ నుంచి 161 స్టేట్ మెంట్ రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ లో కూడా ఎక్కడా వంశీ పేరు లేదు. ఘటన జరిగినప్పుడు తాను అక్కడ నుంచి వెళ్ళిపోయాను అని కూడా చెప్పారు.

**కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..** గత ఏడాది టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే వంశీని టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. 2024 జూలై 10న ఆ కేసు రీఓపెన్ చేశారు. వంశీపై చంద్రబాబు పెట్టుకున్న ఆక్రోశం, కోపం ఏ స్థాయిలో ఉందంటే, ఎలాగైనా సరే వంశీని ఈ కేసులో ఇరికించాలని, వంశీ ఘటనా స్థలంలో లేకపోయినా కూడా, ఆయన్ను ఈ కేసులో 71వ నిందితుడిగా చేర్చారు. అవన్నీ బెయిలబుల్ సెక్షన్లు కావడంతో, ముందస్తు బెయిల్ కోసం అప్పటికే వంశీ హైకోర్ట్‌ను ఆశ్రయించాడు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ రాకూడదని చంద్రబాబు కుట్రను ఇంకా ముందుకు తీసుకువెళ్లారు. గన్నవరం టీడీపీ ఆఫీస్ తగలబెట్టే ప్రయత్నం చేశారంటూ మరో తప్పుడు కేసు నమోదు చేశారు. వాస్తవానికి టీడీపీ ఆఫీస్‌ను ఎవరూ తగలబెట్టలేదు. కనీసం ఆ ప్రయత్నం కూడా జరగలేదు. అయినా తప్పుడు కేసు పెట్టారు. ఆ ఆఫీస్ చంద్రబాబుకు సంబంధించిన కడియాల సీతారామయ్య అనే వ్యక్తికి చెందినది. ఆయన ఎస్సీ. అలా వంశీపై ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించి, బెయిల్ కూడా రాకూడదని చేసిన కుట్ర ఇది. మొత్తం 94 మందిపై కేసు పెడితే, నెలలు తరబడి వైయస్ఆర్ సీపీ వారిని వేధించాలని ఇంకా 44 మందికి బెయిల్ రాకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారు.

**చంద్రబాబు, లోకేష్ కుట్ర...** ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న సత్యవర్థన్ మేజిస్ట్రేట్ ముందు హాజరై వాగ్మూలం ఇస్తే, మిగతా వారికి కూడా బెయిల్ వస్తుందనే ఉద్దేశంతో చంద్రబాబు, పోలీసులు కలిసి కుట్రపన్నారు. పలు సమన్ల తర్వాత 2025 ఫిబ్రవరి 10న జడ్జిగారి ముందు హాజరైన సత్యవర్థన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. దీంతో చంద్రబాబుగారు, లోకేష్‌కు మనశ్శాంతి లేకుండా పోయింది. మళ్లీ వీరు పోలీసులకు కలిసి కుట్రపన్నారు. సత్యవర్థన్ కోర్టును తప్పుదోవ పట్టించారంటూ, ఆ మర్నాడే 11న విజయవాడ, పటమట పీఎస్‌లో సత్యవర్థన్ మీద ఒక ఎఫ్ఐఆర్ పెట్టి, దాన్ని వారి కుటుంబ సభ్యులకు చూపించి, బెదిరించారు. ఆ మర్నాడు ఫిబ్రవరి 12న సత్యవర్థన్ అన్నతో సత్యవర్థన్ వద్ద ఉన్న రూ.20 వేలు లాక్కుని, అతడిని కిడ్నాప్ చేశారని, దీనిని ఎవరో చూసి తమకు చెప్పారంటూ పోలీసులకు ఒక ఫిర్యాదు చేయించి వెంటనే కేసు రిజిస్టర్ చేశారు. ఆ మరుసటి రోజు ఫిబ్రవరి 13వ తేదీ తెల్లవారుజామున వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే.. అదే రోజు 13వ రోజు సాయంత్రం సత్యవర్థన్ స్టేట్‌మెంట్ నమోదు చేసి, అందులో వంశీపై చెప్పించారు. అంటే కనీసం ఎవరైతే కిడ్నాప్ అయ్యారని చెబుతున్నారో.. అతడి స్టేట్‌మెంట్ నమోదు చేయక ముందే, వంశీని తెల్లవారుజామునే అరెస్ట్ చేశారంటే ఎంత కుట్రపూరితంగా ఈ అరెస్ట్ జరిగిందో అర్థమవుతోంది.

**దొంగ కేసులకు నిదర్శనం...** ఒక మనిషి తప్పు చేస్తే అతడిని శిక్షిస్తే పోలీసులకు ఒక గౌరవం ఉంటుంది. కానీ నేడు రాష్ట్రంలో తమకు నచ్చని వారిపై దొంగ సాక్ష్యాలు సృష్టించి, దొంగ కేసులు పెట్టి నెలల తరబడి జైలులో పెడుతున్నారు.

**దీనికి వంశీపై పెట్టిన కేసు ఒక నిదర్శనం... దిగజారిన ప్రజాస్వామ్యం :** పిడుగురాళ్ళ మున్సిపాలిటీలో మొత్తం 33 కౌన్సిలర్ స్థానాలకు గానూ అన్నింటినీ వైయస్ఆర్ సీపీ గెలుచుకుంది. తెలుగుదేశంకు ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. కానీ, నిన్న జరిగిన పిడుగురాళ్ళ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికలో ఒక్క సభ్యుడు కూడా లేని తెలుగుదేశం సిగ్గు లేకుండా మేమే గెలుచుకున్నాము అని చెప్పుకోవడం చూస్తే చంద్రబాబు హయాంలో పోలీసులు ఏ స్థాయికి దిగజారిపోయి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారో చెప్పడానికి నిదర్శనం. తిరుపతి కార్పొరేషన్‌లో మొత్తం 49 స్థానాలుంటే, అందులో వైయస్ఆర్‌సీపీ 48 స్థానాలను, తెలుగుదేశం ఒక స్థానంను గెలుచుకుంది. అటువంటి చోట డిప్యూటీ మేయర్ ఎన్నిక పోలీసుల ఆధ్వర్యంలో తెలుగుదేశం వారు కిడ్నాప్ చేసి డిప్యూటీ మేయర్ ను గెలుచుకున్నామని చెప్పుకున్నారు. అటే పోలీసులు ఏ స్థాయికి దిగజారిపోయారో అర్థం చేసుకోవచ్చు. తుని మున్సిపాలిటీలో మొత్తం 30 స్థానాలు వైయస్ఆర్ సీపీ గెలుచుకుంది. తెలుగుదేశం ఒక్కటి కూడా గెలుచుకోలేదు. అలాంటి చోట తెలుగుదేశం పార్టీ వైస్ ఛైర్మన్‌ను ఎలా గెల్చుకుంటుంది? ఇక్కడ దౌర్జన్యం చేసి వైయస్ఆర్ సీపీ కౌన్సిలర్లను తీసుకువెళ్ళేందుకు అవకాశంలేకపోవడంతో చివరికి తెలుగుదేశం పార్టీ వత్తిడితో ఎన్నికనే వాయిదా వేయించారు.అంటే వారికి అనుకూల వాతావరణం వచ్చే వరకు ఎన్నిక జరపరు.పాలకొండలో వైయస్ఆర్ సీపీకి 17 స్థానాలు ఉంటే, టీడీపీకి కేవలం మూడు స్థానాలు ఉన్నాయి.అక్కడ వైస్ ఛైర్మన్ పదవి వైయస్ఆర్ సీపీకే వస్తుందని న్నికను వాయిదా వేయించారు.

**పోలీసులూ గుర్తుంచుకొండి** పోలీసులను ఇష్టానుసారంగా వాడుకుని ప్రజాస్వామ్యంకు తూట్లు పొడుస్తున్నారు. ఈరోజు ప్రతి పోలీస్ కు చెబుతున్నాను, మీ టోపీల కనిపించే ఆ మూడు సింహాలకు సెల్యూట్ కొట్టండి, కానీ తెలుగుదేశం నాయకులకు కాదు. వారు చెప్పినట్లు చేయడం మొదలు పెట్టి అన్యాయాలు చేస్తే ఎల్లకాలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే ఉండదని ప్రతి అధికారికి తెలియచేస్తున్నాను. రేపు మా అధికారం వస్తుంది. అన్యాయం చేసిన ఈ అధికారులు, నాయకులను బట్టలు ఊడదీసి నిలబెడతామని తెలియచేస్తున్నాను. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. ఇదే వంశీని అరెస్ట్ చేసేప్పుడు సీఐ అన్నడంట. నేను ఒకటిన్నర సంవత్సరాల తరువాత రిటైర్ అవుతాను అని. రిటైర్ అయినా కూడా, సప్త సముద్రాల అవతల ఉన్నా కూడా, మొత్తం అందరినీ పిలిపిస్తాం. చట్టం ముందు నిలబెడతాం. బట్టలు ఊడదీస్తాం.

### బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ ను ఆహ్వానించిన

# ఆలయ చైర్మన్ రమానందన్



**హిందూపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లేపాక్షిలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ చేతన్ ను మంగళవారం ఆలయ చైర్మన్ రమానందన్ ఆహ్వాన పత్రిక అందజేసి ఆలయ ఉత్సవాలకు హాజరుకావాలని తెలియజేయడం జరిగింది. ఈనెల 25 నుండి మార్చ్ 1 తారీకు వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొనవలసిందిగా కలెక్టర్ ను చైర్మన్ మనస్ఫూర్తిగా కోరారు. కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు. చైర్మన్ వెంట ఈవో నరసింహుమూర్తి తదితరులు ఉన్నారు

### నా సంక్షేమ పథకాలే...?

# నన్ను గెలిపిస్తాయి...!

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంతర్మథనం**


**పినపాక ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** తెలంగాణ ముమ్మాటికీ నా అస్తిత్వమే ఎవరు ఔనన్నా కాదన్నా నా అస్తిత్వమే. నా ప్రాణం తెలంగాణతో ముడిపడి ఉంది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత కష్టపడ్డ..ప్రత్యేక రాష్ట్రాన్ని ఎట్ల తెస్తడు..? ఈయన వల్ల ఏం సాధ్యమవుతదని అప్పట్లో హేళన చేశారు. అవమానించారు. చీద రించుకున్నరు కూడా. నోటి కొచ్చినట్లు మాట్లాడిండ్లు. అయి నా ఉద్యమం ఆపలేదు. మడమ తిప్పలేదు.ముందుకే నడిచా నా ఎనక చాలా మంది నడిచిండ్లు రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు కూడా చేశారు.ఆ బిడ్డలకు జీవితమంతా రుణపడి ఉంటా కొందరు రెచ్చగొట్టడం వల్లే యువకులు, విద్యార్థులు ఆవేశంతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది చాలా దురదృష్టకరం. ఈ విషయంలో నా మనసు ఎంతగానో బాధపడ్డది. ఆయా కుటుంబాలకు అండగా నిలబడతా. అంతేకాదు ఆయా కుటుంబాలకు అన్ని విధాలా సహకరిస్తా. కొన్ని పరిస్థితుల వలన ఆలస్య మైంది క్షమించాలి. ఎన్నో కష్టాలు పడి దగాపడ్డ తెలంగాణను ఎలాగోలా దక్కించుకున్నం. పార్టీకి ద్రోహం తలబెట్టే వారు, తమ స్వార్ధం కోసమే పార్టీలు ఫిరాయిస్తారు. అలాంటి వాళ్ళు పార్టీకి అవసరం లేదు. ఈ విషయం వాళ్లకు కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాల పోరాట ఫలితంగా ఏర్పడింది. గెలుపు ఓటములు సహజం. అంతమాత్రాన నా పంథా మార్చుకోలేను. నాలో ఊపిరి ఉన్నంత వరకు రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పోరాడుతూనే ఉంటా. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత కష్ట పడ్డానో అందరికీ తెలుసు. ఆకాశపు చివరి అంచుల వరకెళ్లి వచ్చా. ప్రజల దీవెన వల్లే నా ప్రాణాలు నిలబడ్డయి. పదవులే నన్ను వరించాయి తప్ప నేను ఏనాడూ పదవుల కోసం కొట్లాడ లేదు. మంచి కోసం పోరాడే వారికి ఏ పదవీ అవసరం లేదు. కేటీఆర్, హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన తీరును ఎప్పటికప్పుడు ఎండగ డుతున్నారు. నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. అయితే తెలంగాణ విభజన హామీలు నెరవేరితే చాలు. నేను ఎవరినీ దేనిని విమర్శించను. ఆరోపణలు చేయను అంతా ప్రజలు చూస్తున్నారు. వారికి నా పట్ల విశ్వాసం, నమ్మకం, అభిమానం ఇంకా ఉంది. అయితే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. నేను అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్ళీ నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తాయి. ఆ నమ్మకం నాకుంది.

### ఉచిత కంటి వైద్య శిబిరానికి...

# విశేష స్పందన

**వైద్య సేవలు అందించిన డాక్టర్ గురు అభిలాష్**

**వేంపల్లె ఫిబ్రవరి 18సూర్య న్యూస్** స్థానిక డాక్టర్ ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం



ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వేంపల్లె పట్టణంలోనీ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు విచ్చేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురు అభిలాష్ వైద్య సేవలు అందించారు. అలాగే దాదాపు 150 మందికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 30 మందికి అభిలాష్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కీ రెఫర్ చేసినట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ షాహీన్, వైస్ ఎంపిపి బాబా షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధి నిధుల ద్వారా చేసిన

# పనులపై పరిశీలన

**ఆలూరు రూరల్ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి ద్వారా కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రూరల్



డెవలప్మెంట్ నుండి విడుదలైన ఉపాధి నిధుల ద్వారా చేసిన పనులు వాటి వివరాల గూర్చి మంగళవారం సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ కన్సల్టెంట్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వారు పనులను పరిశీలించి నిధుల వివరాలు మరియు వాటి ఖర్చు ఇతర వివరాలను పరిశీలించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ఉపాధి శాఖకు విడుదలైన నిధులు ఎంతవరకు ఉపయోగించుకుని వాటిని ఏ విధంగా పనిచేశారు అన్న విషయాలను స్థానిక ఉపాధి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వరకు ఉపాధి పనులు జరిగిన ప్రతి చోట వెళ్లి పనులను పరిశీలించి వాటి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్ సీనియర్ ఏవో చాంద్, ఆడిట్ కన్సల్టెంట్ ఎం ఓ ఆర్ డి, ఏపిడి పద్మావతి సి డి సి ఎల్ ఆర్ సి సురేష్ బాబు, ఎంపీడీవో, ఏఈ, ఏపీవో మరియు తనిఖీ కొరకు వచ్చిన నల్గొండ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు ప్రజా సమస్యలపై చర్చించడానికి గురువారం చంద్రబాబును కలుస్తా

**రెండేళ్లలో పోలవరం పూర్తి... ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి: ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యపై చర్చించడానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలతో కలిసి ఈనెల గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలుస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించిన అనంతరం కొల్లేరు సమస్య పరిష్కారానికి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై స్పష్టత వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అండగా ఉంటారని, ఏలాంటి ఆందోళన చెందవద్దని ఎంపీ పేర్కొన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో కొల్లేరు సమస్య పరిష్కారానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టనట్లు వ్యవహరించి కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఎంపీ ఆరోపించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరు వల్ల ప్రస్తుతం కొల్లేరు ప్రాంత ప్రజల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజలు తమ ఎదుట వ్యక్తం చేసిన ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు దిద్దుబాటు చర్యలు చేపట్టారని ఎంపీ వెల్లడించారు. మొదట ప్రజల తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని భావించగా, న్యాయ నిపుణుల సలహా మేరకు ప్రభుత్వమే పిటిషన్ దాఖలు చేస్తుందని ఎంపీ తెలిపారు. మరోసారి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడంజరుగుతుందన్నారు. రానున్న రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ విషయంలో న్యాయపరమైన అవరోధాలు అధిగమించిన మరుక్షణం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఎనిమిది నెలల్లోనే ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని మహేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల మొత్తాన్ని పెంచి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎంపీ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒక్క పైసా మంజూరు చేయకపోవడంతో అధ్వానంగా ఉన్న రహదారులను తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఎంపీ వెల్లడించారు. జిల్లాలో స్మశానవాటిక భూముల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు మంజూరయ్యాయని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే పనులు చేపడతామని తెలిపారు. ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఇప్పటికే రూ. కోటి మంజూరు కాగా, మరో రూ.3 కోట్లకు ప్రతిపాదన పంపినట్లు ఎంపీ చెప్పారు. నూతనంగా చేపట్టాల్సిన రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారని ఎంపీ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**యాడికి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : మండల పరిధి లో వేములపాడు వద్ద ఉన్న కే జీ బీ వీ బాలికల విద్యాలయం లో మరియు యాడికి పట్టణం లోని నెంబర్ 2 పాఠ శాలలో



ఇతర పాఠ శాలల లో తాడిపత్రి డివిజన్ జిపియం వోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 49 మంది విద్యార్థులకు ఉచితంగాకంటి అద్దాలు అందచేశారు.ఈ కార్యక్రమం లో కే జీ బీవీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కొమ్ము నిర్మల , ఉపాద్యాయనీలు జీ .జ్యోతి, పీ.మహేశ్వరి, ఏ ఎన్ ఎం లక్ష్మి నారాయణమ్మ,యం.పీ .పీ.ప్రధానోపాధ్యాయులుటీ ఇందిరమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కే . సీ.పెద్దన్న, తదితర ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి చెప్పారు కట్టుకున్నాం..!

**మీరు ఎవరు మామ్మలిని అడగటానికి..!**

**ఇబ్రహీంపట్నం సెంటు పట్టాల జాబితాలో భారీగా అనర్హులు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : వెరిఫికేషన్ కు వెళ్లిన అధికార యంత్రాగానికి చుక్కలు చూపిస్తున్న అనర్హులు,ప్రభుత్వ ఆదేశాలతో ఇబ్రహీంపట్నం సెంటు పట్టాల్లో కొనసాగుతున్న వెరిఫికేషన అధికారుల సర్వే లో వెలుగులోకి వస్తున్న విస్తుపోయే విషయాలు





పేదలకు ఇచ్చిన సెంటు భూములు కొనుగోలు చేసి భారీగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంఅధికారుల సర్వే లో సాగానికి పైగా అనర్హులు గుర్తించే అవకాశం.అధికారుల సర్వే కు అనర్హులు సహకరించడం లేదని సమాచారం.ఇటీవల ఇబ్రహీంపట్నం సెంట్ పట్టాల నిర్మాణాలు పరిశీలన చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి ఇదే అదునుగా మంత్రి పేరు వినియోగించి అధికారులతో వాగ్వివాదం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా రైతులకు

# సేవలు అందించాలి

**- తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి**

**ఆలూరు రూరల్ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా అందించే సేవలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని



తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో ఉన్న అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను ఆయన సందర్శించారు. రైతులకు మట్టి నమూనా పరీక్షలు ఇక్కడే జరిగేలా చూడాలన్నారు.ఇందుకోసం రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు,జిల్లా కలెక్టర్, జె డి కు కలసి కోరుతామన్నారు.అందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఆఫీసు బయట సేవలకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.పనివేళల్లో గేట్లు తెరచి ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ ఇంచార్జ్ దేవ భూషణం,ఎఈఓ. హనుమప్ప,టీడిపి నాయకులు అరికెర అంజినయ్య పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల ప్రజలు...

# అవగాహన కలిగి ఉండాలి

**ఆలూరు ఎస్సై దిలీప్ కుమార్**



**ఆలూరు రూరల్ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆలూరు ఎస్సై దిలీప్ కుమార్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని వాటిని నివారించాలంటే ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు జరగకుండా విద్యార్థులు వాటి గురించి క్లుప్తంగా తెలుసుకోవడమే కాక ఇతరులకు సైతం తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే అలాంటివారు తక్షణమే 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. అంతేకాకుండా ఎవరైనా యూటీజింగ్కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

### అంగన్వాడీల సమ్మెతో ఇచ్చిన హామీలు...

# అమలు చేయాలంటూ ధర్నా

**ఏలూరు బ్యూరో/చింతలపూడి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** గత సంవత్సరంలో 42 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి యూనియన్లకు ప్రభుత్వం ఇచ్చినహామీలను పూర్తిస్థాయిలో అమలు చేయక అర కొర హామీలను అమలు చేయటాన్ని నిరసిస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు ఆధ్వర్యంలో చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడి కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ వి ఎస్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన అంగన్వాడీల బ్రతుకు మారలేదని 42, రోజులు అంగన్వాడీల సమ్మెతో అప్పటి ప్రభుత్వంతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ నేటి వరకు అమలు కాలేదని, 42, రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యమానికి హామీలు ఇచ్చిన అప్పటి ప్రతిపక్షం, నేటి అధికారపక్షం అంగన్వాడీ కార్యకర్తల కోర్కెలు నెరవేర్చడానికి సముఖంగా లేదని రాబోయే కాలంలో మరో సమ్మె చేయడానికి అంగన్వాడీ కార్యకర్తల సిద్ధంగా ఉండాలని




అన్నారు. జిల్లా నాయకురాలు బీజేఎన్ కుమారి మాట్లాడు తూ వేతనాలు పెంచుతామని, గ్రాడ్యుటి అమలు చేస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అప్పటి, నేటి ప్రభుత్వాలు అమలు చేయక అంగన్వాడిలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రాజెక్టు యూనియన్ కార్యదర్శి టి మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడీ ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చే ప్రతిపాదన వెంటనే అమలు చేయాలనిఅన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.సరోజిని నాయకత్వం వహించారు. ధర్నా అనంతరం వినతి పత్రాన్ని ప్రాజెక్ట్ నాయకురాలు బి.ఫణివర్ధిని, ఎల్.ఈశ్వరి ప్రాజెక్ట్ అధికారి పి. మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.కవిత,జి . సరళ దేవి, డి.హేమలత, సీతామహాలక్ష్మి, ఝాన్సీ, బాబి, చెన్నకేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోండి

**గోరంట్ల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణ కేంద్రంలో 6 రోజులపాటు నిర్వహించనున్న జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ క్లాసులకు అంగన్వాడి కార్యకర్తలు టీచర్స్ వచ్చి సద్వినియోగం చేసుకోవాలని సోమందేపల్లె సిడిపిఓ రాజేశ్వరి ఎంఈఓ లు జాన్ రెడ్డప్ప, గోపాల్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు నైపుణ్యాలు న్యూట్రిషన్ భాషాభివృద్ధి మౌఖిక మెలుకవలు మొదలగు విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి, డిఆర్పిఎస్ నాగరాజు, చంద్రమోహన్, రామకుమార్, శ్రీనివాసులు మరియు అంగన్వాడి టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కస్తూరి బా గాంధీ విద్యాలయం స్కూల్ విద్యార్థులకు

## బ్యాంకు లావాదేవీలుపై అవగాహన

**మంత్రాలయం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : మండల పరిధిలోని చిలకలడోణ కస్తూరి బా గాంధీ విద్యాలయం స్కూల్ విద్యార్థులకు మంగళవారం బ్యాంకు లావాదేవీలు పై అవగాహన కల్పించారు. ముందుగా ప్రాజెక్టు వర్క్ లో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ను సందర్శించిన విద్యార్థులకు బ్యాంకు యొక్క సమాచారం ను మరియు బ్యాంకు సేవలు గురించి అసిస్టెంట్ మేనేజర్ శ్రీరాములు వివరించారు.




అనంతరం కర్నాటక బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు నందు లాకర్ యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ లాకర్ నందు విలువ్కైన నగలు, డాకుమెంట్స్, భద్రత కోసం ఉంటుందని తెలిపారు. అలాగే బ్యాంకు అకౌంట్ ప్రతి ఒక్కరికి అవసరం కనుక ప్రతి కుటుంబం నందు కనీసం ఒక్కరికైనా బ్యాంకు అకౌంట్ ఉంటుంది. బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలి అంటే ఏదైనా అడ్రస్ ప్రూఫ్ కలిగి ఉండాలని సూచించారు. ఆర్. టి. జి. నెఫ్ట్, గోల్డ్ లోన్, వాహనాలకు లోన్లు,ఉన్న త చదువుల కొరకు ఇతర దేశాల వెళ్లి చదువుకోవాలంటే డబ్బు కొరకు బ్యాంకు నందుఎజికేషన్ లోన్లు ఇస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఫ్యాకల్టీ స్వప్న, విద్యార్థులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కొరకు ఎన్నికల ప్రచారం



**కొవ్వూరు ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : తూర్పు గోదావరి జిల్లాలోని ఉమ్మడి గోదావరి జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం కొవ్వూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ అధ్యాపకులను, మరియు సిబ్బందిని కలిసి వారి ఓటును కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరం కి వేసి గెలిపించవలసినదిగా కోరారు అనంతరం కొవ్వూరు కోర్టు లో లాయర్లు ను కలసి ఓటు వేయాలని కోరారు.

### ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికులకు

## క్రమబద్ధీకరించాలి

**ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** ఏలూరు:మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ, వేతన భద్రత కల్పించాలని ఏ.పి.మున్సిపల్



వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీని వాసరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్క ర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సమస్యలు పరిష్కారం కోరుతూ దశల వారి ఆందోళన కార్యక్రమం లో భాగంగా స్థానిక నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల నిర్వహణ మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కంపెనీ/ఏజెన్సీలకు అప్పగించే ఆలోచన విరమించాలన్నారు. అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సరెండర్ లీవ్ లో ఎన్కాష్మెంట్,3 డిఏలు సత్వరం విడుదల చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకి గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాలన్నారు.జనాభా ప్రతిపాదికన కార్మికులను పెంచాలన్నారు. ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు గుర్తింపచేయాలని కోరారు. సంవత్సర కాలంగా అపరిష్కృతంగా ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నగర యూనియన్ సభ్యులు దొడ్డికార్ల నాగబాబు, యలగాడ శివకుమార్, దుర్గారావు, మరియదాసు, ప్రసాద్, నాగబాబు, కిషోర్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

### చిరుత పులి కోసం కెమెరాలు ఏర్పాటు చేసిన...

## అటవి శాఖ అధికారులు గోపాలకృష్ణ ,మహబూబ్ బాషా

**లింగాల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : నియోజకవర్గం పరిధిలోని లింగాల మండలంలో కొద్దిరోజులుగా చిరుత పులి సంచరిస్తుందని చుట్టుపక్క ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు, రైతు అమర్చిన విద్యుత్ తీగల కు చనిపోయిన చిరుత మృతదేహం రామాపురం గుట్టల్లో కనిపించడంతో లింగాల మండల ప్రజలు చిరుత పులి ప్రతిచోట కనిపిస్తుంది, అని గ్రామస్తులు తెలపడంతో ఏట్టు చూసిన చిరుత పులి ఉందనే భయంతో రైతులు ప్రజలు తమ సొంత పనులు నిమిత్తం ఒంటరిగా వెళ్లాలీ అంటేనే జంకుతున్న పరిస్థితి ఏర్పడింది ప్రజలు పులి కనిపించింది అని చెప్పిన ప్రతిచోట కూడా అటవీశాఖ అధికారులు పరిశీలిస్తున్న కూడా వారికి ఎక్కడా కూడా ఇది చిరుత పులి అని ఆధారలు కనిపించడం లేదు, లింగాల గ్రామానికి చెందిన వాసుదేవ రెడ్డి పొలంలో ఆదివారం రాత్రి చిరుత పులి అడుగుజాడలు కనిపించాయని



అధికారులకు తెలియజేయగా, వారు వచ్చి పరిశీలించి అవి కుక్క జాతికి చెందినవి అని నిర్ధారించారు అయినప్పటికీ, ప్రజల్లో చిరుత పులి లేదు అని నిర్ణయానికి అటు అధికారులు కానీ రైతులు కానీ ఎవరు రాలేకపోతున్న పరిస్థితి, దీనితో అటవీశాఖ అధికారులు కాస్త ముందు అడుగు వేసి ముద్దనూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్, డిఎఫ్ శ్రీనివాస నాయుడు ఆదేశాల మేరకు పులివెందుల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గోపాలకృష్ణ, లింగాల మండల ఫారెస్ట్ ఆఫీసర్ మహబూబ్ బాషా మంగళవారం ఉదయం లింగాల గ్రామానికి చెందిన వాసు దేవ రెడ్డి, కామసముద్రం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పొలంలో కెమెరాలను అమర్చారు, మరియు లింగాల పులివెందుల మండలాల్లో కూడా రైతు ల పొలాల్లో కొన్నిచోట్ల కెమెరాలు ఏర్పాట్లు చేశామని అటవీ అధికారులు తెలిపారు.

## ఆ లింగం...గుట్టకు దారి వదలండి

**మహానంది ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : ఆ లింగం... గుట్టకు దారి వదలండి అని ఉన్నత స్థాయి అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది దేవస్థానానికి సంబంధించిన 226 సర్వేనెంబర్ నుండి ప్రైవేటు వ్యక్తికి చెందిన పంట పొలానికి( లింగం... గుట్టకు) దారి వదలాలని అక్కడ శివరాత్రి పర్వదిన సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేస్తారని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలుస్తుంది. కొన్ని సంవత్సరాల నుంచి ఆలయ భూమి నుండి రహదారి కోసం చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు మరలా కొత్తగా అన్నదానం పేరుతో దారి ఏర్పట్టుకోవడానికి ఒక ఉన్నత స్థాయి అధికారి మార్గము ఏర్పాటు చేయిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆలయ భూమిలో పార్కింగ్ కోసం స్థలాన్ని ఎంపిక చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వాహనాల రాకపోకల సందర్భంగా దుమ్ము ధూళి వచ్చే అవకాశం ఉంది, మరి అలాంటి ప్రదేశంలో లోపట అన్నదానం చేస్తామని దస్త్రాలు ముందుకు కదిలించడం.. ముందుచూపుగా రాజ మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడమేనని ఆరోపణలు వినవస్తున్నాయి. క్షేత్రం చుట్టుపక్కల వివిధ రకాల కులాలకు సంబంధించి స్వచ్ఛందంగా అన్నదాన సత్రాలు నిర్వహిస్తుంటే లింగం గుంటకు మాత్రం ఆలయ భూమిలో దారిస్తే అక్కడ అన్నదానం చేస్తారని అధికారులు వత్తాసు పలకడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఆ ఉన్నత స్థాయి అధికారికి స్థానిక దేవాలయ శాఖ అధికారులు వత్తాసు పలుకుతారా లేక ఆలయ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతారా అనేది తేలాల్సి ఉంది.

## కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : రామాపురం మండలం నల్లగుట్టపల్లె కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సూరం ధృవకుమార్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.



మంగళవారం కొత్తపల్లె లో ధృవకుమార్ రెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కలసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. అలాగే కొత్తపల్లె కు లోమోకాలి మార్పిడి చేయించుకున్న అవటాల రమాదేవి ని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి ,మాజీ ఎంపిటీసీ శివ శంకర్, మునిరెడ్డి, రాఘవ రెడ్డి,జనార్దన్ రెడ్డి,సూర్య చంద్రా రెడ్డి,నరసింహా రెడ్డి,నరేంద్రా రెడ్డి,రెడ్డయ్య, కృష్ణయ్య,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశపై ప్రాముఖ్యత:సిడిపిఓ వి.సునీత**

**వేంపల్లె ఫిబ్రవరి 18సూర్య న్యూస్:** జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగిం చడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, ఎంఇఓ స్టాలిన్, పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ, డిఆర్పీలు ప్రతాప్ రెడ్డి, రాజు, దస్తగిరి పాల్గొన్నారు.

### అనుమతి కలిగిన లే అవుట్లనే

## కొనుగోలు చేయాలి: మంత్రి నారాయణ

**త్వరలోనే అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఅవుట్లపై ప్రత్యేక యాప్**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** అనుమతి ఉన్న లేఅవుట్ల వివరాలను సంబంధిత వెబ్సైట్ లో పొందుపరుస్తామని వాటినే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలు పునిచ్చారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలను ప్రజలకు అనుకూలమైన వి ధంగా సడలించామని వాటిని సద్వినియోగం చేసుకో వాల్సిందిగా కోరారు. గతంలో మాదిరి నిబంధనలను అతిక్రమించి లేఅవుట్లు ఇళ్ల నిర్మాణం చేపడితే చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే నిబంధనలను పాటించకుండా వేసినటువంటి వెంచర్ల




విషయంలో రాబోయే రెండు నెలల్లో ప్రజలకు లేఔట్ నిర్మాణదారులకు ఇరువైపులా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఅవుట్లపై యాప్ ను సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

**రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా మరియు రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై నిర్లక్ష్యం వీడి.. త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సుండుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సుల్లో... ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించగా మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 506 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ దైవాదీనం కలెక్టరుకు వివరించారు. గ్రామాలలో అంశాల వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంలో శ్రద్ధ చూపకుండా ప్రగతిలో వెనకబడిన తిమ్మసముద్రం, జి రెడ్డిగారిపల్లి, ముడుంపల్లి, బాగంపల్లి వీఆర్ఓ, వీఆర్ఏలకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. మూడు రోజులు లోపల ప్రగతి చూపకపోతే తప్పనిసరిగా శాఖా పరంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం కలెక్టరు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం మన అందరి బాధ్యత. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్తే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ



భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సుండుపల్లె-3 పరిధిలో యర్రగుట్ట ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. స్మశాన వాటికకు భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు అక్కడ 1.18 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్టు తాసిల్దార్ వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ గ్రామస్తుల సౌకర్యార్థం అదే ప్రాంతంలో స్మశాన వాటిక నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆ ప్రాంతంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కూడా తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అంగన్వాడీలకి 120 రోజుల

# సర్టిఫికెట్ ప్రోగ్రాం ప్రారంభం

**రాయచోటి జనవరి 18 సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా జిల్లా విద్యా శాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఉప విద్యాశాఖ అధికారి యు శివ ప్రకాష్ రెడ్డి కోర్స్ కోఆర్డినేటర్,మండల విద్యా శాఖ అధికారులు ఎం బాలాజీ నాయక్ వెంకట శివారెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రమాదేవి మరియు డిఆర్పీలు ఆధ్వర్యంలో కోర్సు ప్రారంభం కావడం జరిగింది ఈ శిక్షణను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రాథమిక దశలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందింప చేస్తే ఉన్నత దశలలో సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి జరుగుతుందని తెలియజేయడం జరిగింది.అలాగే ఉప విద్యాశాఖ అధికారిగా మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది కోఆర్డినేటర్ మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక దశలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలంటే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలంటే పునాది అభ్యసనం అంగన్వాడీ కార్యకర్తలుగా మీకు మీరే సాటి అంటూ కార్యక్రమం సారాంశాన్ని తెలియజేయడం జరిగింది తదుపరి రోజులలో కార్యక్రమం విధివిధానాలని తెలియజేస్తూ పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు రాజా రమేష్ వెంకటసుబ్బయ్య సికిందర్ నాగమణి, సుగుణ, శివ జ్యోతి, ఎఫ్ ఎల్ ఎన్ కోఆర్డినేటర్ రాజశేఖర్, సీఆర్పీలు అరుణ్ బాబు మరియు రవి ప్రకాష్ పాల్గొన్నారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం ప్రపంచ అద్భుత ఆలయం ర్యాలీ కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. కోనసీమ




ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో లో స్వయంభుగా వెలసి ఎప్పుడు నిత్యం కాల మధ్య నుంచి నీరు ప్రవహిస్తూ భక్తులకు అద్భుతాన్ని కనబరిచే శ్రీ జగన్మోహిని కేశవ స్వామిని కాకినాడకి చెందిన మారేపల్లి సూర్యప్రకాష్ వారి సతీమణి రేణుక దంపతులు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం 10,116 రూపాయలు ఆలయ అన్నదాన అభివృద్ధికి అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, అర్చక స్వాములతో ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

## రాములోరి కళ్యాణానికి సిద్ధం చేస్తున్న


# గోటి తలంబ్రాలు



**మణుగూరు ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** ఏప్రిల్ 06న జరిగే శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణానికి భక్తులు ముందే గోటి తలంబ్రాలు సిద్ధం చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ వైకుంఠ సీతారామ చంద్రస్వామి దేవాలయము ప్రాంగణంలో భక్తులు రాముల వారి కళ్యాణానికి గోటితో తలంబ్రాలు సిద్ధం చేస్తున్నారు. ముందుగా వడ్లతో ఆలయ అర్చకులు బాలాజీ శర్మ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వడ్లను గోటితో ఈ రోజు నుండి 11 రోజుల పాటు తొలిచి తలంబ్రాలు సిద్ధం చేసేందుకు మహిళలు, భక్తులు తరలి రావాలని కోరారు.

## ఇమామ్లకు, మౌజన్లకు వేతనాల కోసం నిధులను విడుదల చేసిన ఏపీ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన మండల మైనారిటీ నాయకులు

**హొళగుంద ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారంగా ఇమామ్,మౌజన్ల గౌరవ వేతనాలను విడుదల




చేయటం రాష్ట్రంలోనే మైనారి టీలు గర్వించదగ్గ విషయమని మండల మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ యువ నాయకుడు మోయిన్, తదితరులు ప్రభుత్వ నిర్ణయంపై, మరియు ముఖ్యమంత్రి చంద్ర బాబుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారం గా ఇమామ్లకు మౌజ నులకు గౌరవ వేతనం కోసం రూ.45 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని ఎన్నో వేల మసీదులలో పనిచేస్తున్న 5000 మంది ఇమామ్లకు మౌజనులకు 6 నెలల గౌరవ వేతనం అందనుందని, ఇందుకు రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలంతా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం కాదని ఆలస్యమైన ఆమె ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తోందని ఇందుకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని కోరారు. అంతేకాకుండా రంజాన్ మాసం ప్రారంభం కాకముందే ప్రభుత్వం ముస్లింలకు తీపి కబురు అందివ్వటం రాష్ట్రం గర్వించదగ్గ విషయమని ఇందుకు సహకరించిన ప్రభుత్వ పెద్దలకు మరియు ముఖ్యంగా మైనారిటీ శాఖ మాత్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనారిటీ నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట తహసిల్దార్‌కి ఎమ్మార్పీఎస్ నాయకులు వినత పత్రం అందజేత

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** మైలవరం మండలం మొరుసుమల్లి గ్రామపంచాయతీ పరిధిలో ములకలపెంట గ్రామం లో ఈనెల 8వ తేదీన జరిగిన హత్య కేసు లో ఎటువంటి సంబంధం లేని వడ్లపూడి సంసోన్ మాదిగ ను మైలవరం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అక్కడ కొట్టడమే కాకుండా హత్య జరిగిన తోటలోకి తీసుకొచ్చి బట్టలు ఊడదీసి కాళ్లు చేతులు వెనక్కు విరిసి కట్టి చెట్టుకి తలకిందులుగా వేలాడదీసి తీవ్రంగా కొట్టి నడవలేని స్థితిలో సంసోన్ పై అక్రమ కేసు బనాయించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ముందు %వీ్రూా% ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి దావీదు మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేసి జగ్గయ్యపేట తహసీల్దార్ కి వినత పత్రం ఇవ్వటం జరిగింది. తహశీల్దార్ కి ఇచినటువంటి వినతి పత్రంలో ప్రధానమైన డిమాండ్స్ :- 1) వడ్లపూడి సంసోన్ ని కొట్టిన పోలీసుల ను కొట్టమని




ఆదేశాలు ఇచ్చిన ఉన్నత అధికారులు ను వెంటనే సస్పెండ్ చేయాలి. 2) వడ్లపూడి సంసోన్ ను కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోద్ చేయాలి. 3) తీవ్రంగా కొట్టి నడవలేని స్థితిలో ఉన్న సంసోన్ ను వారికుటుంబాన్ని ప్రభుత్వం మే ఆదుకోవాలి అని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జగ్గయ్యపేట మండల %వీ్రూా% అధ్యక్షుడు చింతిరాల గోపి మాదిగ, ముక్త్యల గ్రామ నాయకులు యాంపొంగు ఆధం మాదిగ, బలుసుపాడు గ్రామ నాయకుడు అమ్మనబోయిన నాగరాజు మాదిగ, ఎస్సీ సేల్ సీనియర్ నాయకులు వేమవరపు ఆర్లయ్య మాదిగ, బోయ రంజిత్ మాదిగ, అన్నె పాగదుర్గ మహేశ్వరరావు మాదిగ,కోట ప్రబుజి మాదిగ, అన్నే పాగపవన్ కార్తీక్ మాదిగ, గొర్రెపాటి బల్లియ మాదిగ, ఏ హరీష్ మాదిగ,మాతంగి సిద్దు మాదిగ,తోటపల్లి లలితరామ్ మాదిగ, పైడిముక్కల పందు మాదిగ, ఉలవలపూడి సునీల్ మాదిగ, ఎం జాషువా మాదిగ, బి అజయ్ మాదిగ, సిద్దు మాదిగ, చందు మాదిగ, జి సత్య మాదిగ,రోలకంటి మనోజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల...

# రాజశేఖర్‌ను గెలిపిద్దాం

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,






వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో పంచాయితీ కార్యాలయం, ఉన్నత పాఠశాల గ్రామం లోని పట్టభద్రుల వద్దకు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజ శేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను, పంచాయితీ అధికారులను, సిబ్బందిని మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని ఉద్యోగులను కలిసి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వాడపాలెం గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో వాసురెడ్డి రాంబాబు,పి సత్యవతి,కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యానందం,బండారు బుల్లితాత, చవల జగన్నాధం,మిద్దె ఆదినారాయణ,ముత్యాల బాబ్జి,ధరణాల రామకృష్ణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు,విల్లా మారుతి,చిక్కట్ల అబ్బు, సదే శ్రీనివాస్,వాసంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్

# రుద్ర కోటి సదా శివం కు ఘన సన్మానం

**గోరంట్ల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** పట్టణం లోని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యర్యంలో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ నందు జరిగిన జిల్లా జయభేరి కార్యక్రమానికి



నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్రకోటి సదాశివం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,కార్య క్రమం అనంతరం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ ఆహ్వానం మేరకు పట్టణం లోని ఆయన స్వగృహం నందు తేనీటి విందుకు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన కు ఘనంగా పూల మాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు, అలాగే గతంలో రుద్ర కోటి సదా శివం తిరుపతి బీసీ సెల్ అధ్యక్షులుగా పని చేసి మంచి సేవలు అందించడం పట్ల కొనియాడారు, ఈ కార్య క్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజి నేయులు,డైరెక్టర్ ఆదినారాయణ, సాధికార కమిటీ డైరెక్టర్, ఆనంద్, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అబ్మతుల్లా, నియోజక వర్గ డైరెక్టర్ త్యాగరాజు, మాజీ వార్డు మెంబర్ నాగరాజు,బ్యాంక్ రామకృష్ణ,స్టూడియో త్యాగరాజు,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల వ్యతిరేకని మరొకసారి...

# నిరూపించుకున్న జగన్ : కే.ఎస్ జవహార్




**కొవ్వూరు ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** జగన్ దళిత వ్యతిరేకి అని మరొకసారి నిరూపించారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన కే ఏస్ జవహర్ అన్నారు.ఈ సందర్భంగా కొవ్వూరులో మంగళవారం నాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ దళిత బాధితులను పరామర్శించడానికి రాని జగన్ ఇప్పుడు నేరస్తుడుకు అండగా నిలుస్తున్నరని విమర్శించారు.ఈ సందర్భంగా దళిత యువకుడిని బాధించిన నేరస్థుడు వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అవడంతో హేయమైన చర్య అని అన్నారు.ఈ సందర్భంగా జగన్ వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని కే ఏస్ జవహర్ డిమాండ్ చేశారు.

## బాల్య సంరక్షణ - విద్యపై అంగన్వాడీ టీచర్లకు

# సర్టిఫికెట్ కోర్సుతో శిక్షణ

**హొళగుంద ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** బాల్య సంరక్షణ - విద్యపై మండలంలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సుతో శిక్షణను ఇస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ షీబారాణి తెలిపారు. ఈ





శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక మండల విద్యాధికారి-2 జగన్నాథం మరియు డిఆర్పీలు వై.పంపాపతి, ధనుంజయ,శేకరప్ప, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన గావించి, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య సంరక్షణ - పరిరక్షణ విద్య వంటి తదితర అంశాలలో అంగన్వాడి టీచర్లకు ఈ శిక్షణలో సుమారు 120 రోజుల వరకు శిక్షణను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ హెబ్బటం మరియు హొళగుంద గ్రామాలలో ప్రత్యేకంగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ శిక్షణ 18,19, 20 తేదీలు వరుసగా మూడు రోజులపాటు మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లకు ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎస్ ఏ ఎల్ టి కార్యక్రమాలపై శిక్షణను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి18 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అందరూ కలిసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముక్త్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివా సరెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా



సాయి సంధ్య,ఉపాధ్యక్షులుగా సంక్రాంతి, లింగయ్య, కోశాధికారిగా సైదా నాయక్, సంయుక్త కార్యదర్శులుగా మంగ, రంగారావు, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, తిరుపతిరావులను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గాన్నీ పలువురు అభినందించారు.

## కార్మికులకు జీవిత భద్రత కల్పించి కుటుంబాలకు...

# అర్థిక అండగా ఉండాలి

**ఎమ్మెల్యే నంద్యాల వరదారాజుల రెడ్డి కి వినతి పత్రం**

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** రిక్షా కార్మికులు, హమాలీలు, వలస కార్మికులు (అడ్డా కూలీలు) వీరి జీవన విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలపాలని మహాజన రాష్ట్ర సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యామవరం చంద్రశేఖర్ స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డికి వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పట్టణాలలో, సిటీలలో, నగరాలలో రిక్షా కార్మీకులు, హమాలీలు మూటలు మోసే వ్యక్తులు, వలస కార్మికులు అడ్డా కూలీలు వీరు అనునిత్యం బతుకు జీవన పోరాటంలో జీవిస్తున్నటువంటి వ్యక్తులు, ప్రతిరోజు రిక్షా కార్మికులు కూరగాయల మార్కెట్, మండీలు, సరుకుల మండీలు, ట్రాన్స్పోర్ట్ ఆఫీసులు ఇలా రకరకాలుగా రిక్షాను లాగులూ సరుకులను మోస్తూ షాపులకు వెళ్ళి రవాణా చేస్తూ ఉంటారు. రిక్షా లాగుతూ బతకడమే వీరి దినచర్యగా జీవిస్తున్నారు. అలాగే వలస కార్మీకుల జీవనం అద్దా కూలీలుగా మారింది. టౌను,




సిటీ పరిసర ప్రాంతాలలో ఒకటి రెండు చోట్ల 100, 150, 200 మంది దాకా గుంపుగా ఉండి వారిని ఎవరైనా వారి వారి అవసర నిమిత్తం ఇంటి పునాదుల కోసం, మట్టి తవ్వకాల కోసం, మట్టి, రాళ్ళు, ఇసుక, ఇటుకలు మోయడానికి సిమెంటు కాంక్రీటు పనులకు తీసుకెళ్ళి ఏ రోజుకారోజు కూలితో జీవిస్తూ ఉంటారు. అలాగే హమాలీలు జీవితాల్లో కొన్ని దశాబ్దాల నుండి ఎలాంటి మార్పులేదు. మీరు చాలాచోట్ల మార్కెట్లలో, మండిలలో, ట్రాన్స్పోర్టులో, శనగ మిల్లులలో, ఆయిల్ మిల్లులలో పనిచేస్తూ లోడ్-అన్లోడ్ చేస్తూ టారీలకు మూటలు మోస్తూ కష్టపడుతునే ఉన్నారు. అనేక చోట్ల దాదాపు ఇలాగే జీవిస్తున్నారు. ఎటువంటి భద్రతలేని జీవితాల్లో రిక్షా కార్మికులు, వలస కార్మికులు, హమాలీలు ఉన్నారు.జీవిత భద్రత కల్పించి వారికి, వారి కుటుంబాలకు అర్థిక అండగా ఉండాలని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ని కోరారు.

### కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత

## పట్టబద్రులందరిపై ఉంది

**ఆచంట సునీత, బడేటి చంటి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** అభివృద్ధిలో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలవాలంటే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన



బాధ్యత పట్టభద్రులందరిపై ఉందని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు ఆచంట సునీత, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు పిలుపునిచ్చారు. గెలుపు మార్గాలను సునాయాసం చేసుకుంటూ, అత్యధిక మెజార్టీ సాధనే లక్ష్యంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారపర్వం జోరందుకుంది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రచారం ద్వారా పట్టభద్రులకు వివరిస్తూ,కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు మార్గం సుగమం చేస్తూ వస్తున్నారు. తాజాగా మంగళవారం ఏలూరులో ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో సచివాలయాల ఉద్యోగులకు, కార్పొరేషన్ ఉద్యోగ, సిబ్బందికి సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు ఆచంట సునీత, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు పాల్గొన్నారు. పట్టభద్రులకు కూటమి అభ్యర్థి తరపున పాంప్లేట్స్ పంచి, మొదటి ప్రాధాన్యతా ఓటును వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే సామాన్యుల చెంతకు అనేక పథకాల లబ్దిని చేర్చిన ఘనతను సొంతం చేసుకుందన్నారు. ప్రతిఒక్కరికీ న్యాయం చేయాలనే తలంపుతో సుస్థిరపాలనకు కూటమి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలని ఆయన కోరారు. పరిశీలకురాలు ఆచంట సునీత మాట్లాడుతూ మేధావివర్గాల జాబితాలో నిలిచే వారంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా కూటమి అభ్యర్థికి విద్యావంతులు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు షేక్ మీరావలీ, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసు కవాతు మైదానంలో యాన్యువల్ డీ మొబిలైజేషన్

## కవాతు కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 18సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో గల పోలీసు కవాతు మైదానంలో సాయుధ బలగాల యాన్యువల్ డీమొబిలైజేషన్ కవాతు







వీక్షించి, గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ సాయుధ బలగాలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి, అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా వ్యవహరించేందుకు ఈ రీఫ్రెష్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందనిఈ మొబిలైజేషన్ శిక్షణ పోలీసు సిబ్బందికి వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (అడ్మిన్) ఎన్ బి ఎం మురళీకృష్ణ అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఎల్. అర్జున్ అడిషనల్ ఎస్పీ( ఏ ఆర్) ఎల్. చెంచిరెడ్డి,డి.ఎస్.పి(ఎస్ బి)బి. రామకృష్ణ డి.ఎస్.పి(ఏ ఆర్)రవి కుమార్ ఇన్స్పెక్టర్( ఎస్ బి) ఏ. శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్( డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి , జోనల్ డిఎస్పి లు, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్సైలు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రాథమిక సెకండరీ విద్యను...

## మెరుగుపరిచేందుకు స్టేట్ శిక్షణలు

**కాకినాడ బ్యూరో /సామర్లకోట ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక సెకండరీ విద్యలో పునాది అభ్యసన స్థాయిలను



మెరుగుపరిచేందుకు "సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్" (సాల్ట్) శిక్షణను "జ్ఞాన జ్యోతి" కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య, పీ పుల్లయ్య, ఎంపీడివో కె హిమ మహేశ్వరి, ఐసీడీఎస్ సిడిపిఓ జి ఉష లు అన్నారు. సామర్లకోట మండల పరిధిలోని 165 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రెండు బ్యాచ్లుగా ఇచ్చే ఈ శిక్షణను సామర్లకోట పట్టణం అయోధ్య రామపురం బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలోనూ, సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివరామకృష్ణయ్య, పీ పుల్లయ్య, ఎంపిడివో హిమామహేశ్వరీ, సిడిపిఓ ఉష లు మాట్లాడుతూ అంగన్వాడీలో చిన్నారులకు ఆట ఆదారిత అభ్యసన పిల్లల అభ్యసనలో తల్లిదండ్రులు కమ్యూనిటీ భాగ్య స్వామ్యం, సమ్మిళిత విధానాలు, అంగన్వాడీలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై ప్రధానంగా అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సమగ్ర శిక్ష స్టేట్ ఇంప్లిమెంటేషన్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రపంచ బ్యాంకు నిధులు సమకూరుస్తుందన్నారు.

# తెల్లగుంట గ్రామంలో పోలేరమ్మకు పొంగళ్ళు

### 30 ఏళ్లుగా నోచుకుని పూజలు...ఎట్టకేలకు మొదలైన బ్రహ్మోత్సవం

**కావలి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం తెల్లగుంట గ్రామంలో గత 30 ఏళ్లుగా నోచుకోని పోలేరమ్మ గ్రామోత్సవానికి మంగళవారం ఊరి పెద్దలు అయినటువంటి గడ్డం చంద్ర కొప్పులు శ్రీహరి పులిపాకల నాగరాజు బంధు తిరుపతి కన్నా వెంకటరమణయ్య పులిపాకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో, గ్రామ పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు.. ఊరి పొంగళ్ళ కావడంతో తెల్లవారుజామున నుండి ఆ ఊరి పెద్దలు అందరూ కలిసి ఉదయం నుండి అమ్మవారికి సద్ది





నివేదన చేసి పొంగళ్ళు పొట్టేలు బలి గ్రామోత్సవ పూజ అన్న ప్రసాదాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పొంగళ్ళు నిర్వహించిన నిర్వహకులు మాటాడుతూ గత 30 ఏళ్లుగా ఈ గ్రామంలో అమ్మవారికి గుడి లేదని, పొలిమేరలోని రాళ్లలో అమ్మవారిని పూజించుకుంటూ వస్తున్నారన్నారు. గ్రామం అందరూ కలిసి తలా డబ్బులు వేసుకొని గుడి నిర్మించుకున్నారని తెలిపారు. అలాగే ఈ గ్రామం కి ఎట్టకేలకు 30 ఏళ్లు కావడంతో ఊరి అందరూ గ్రామ పెద్దలు సహాయ సహకారాలు సూచనలు అభిప్రాయాలను మేరకు అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన మంగళవారం రోజు అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అలాగే అమ్మ ఆశీస్సులు ఈ గ్రామం పై ఎల్లవేళలా ఉండాలని గ్రామ సుఖసంతోషాలతో గ్రామాన్ని దీవించాలని కోరినట్లు తెలిపారు.. ఈ గ్రామంలో యువకులు పిల్లలు పెద్దలు వారి స్తోమతలు తగ్గట్టు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్నారని తెలిపారు.

### పరిసరాల పరిశుభ్రతే...

## ప్రదాన లక్ష్యం : శివారెడ్డి గౌడ్

**రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంపలు తొలగింపు**

**నందవరం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** పరిసరాల పరిశుభ్రత ప్రదానం లక్ష్యం అని, నందవరం ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్ అన్నారు.మంగళవారం నందవరం మెజర్ పంచాయితి లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం లో భాగంగా పరిసరాల పరిశుభ్రత పాటించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ళ పొదలను,అలాగే మట్టిని జేసిబి ద్వారా తొలగించారు. ఈ సంద్భంగా శివారెడ్డి గౌడ్ మాట్లాడుతూ. గ్రామంలోని అన్ని వీధుల నందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్డుపై మురుగు నీటిని





పోయారాదని , వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మార్గ నిర్దేశకుల

## నియామకం హర్షదాయకం

**విద్యావేత్త,సైకాలజిస్ట్ తిరుపతిరావు**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి18 సూర్య న్యూస్ :** పాఠశాల విద్యార్థుల కోసం కెరియర్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్స్ నియామకం ఒక శుభపరిణామని విద్యావేత్త, సైకాలజిస్ట్, న్యాయవాది,



ఇంపాక్ట్ క్లబ్ అఫ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ జల్లా తిరుపతి రావు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆధునిక సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి, డిప్రెషన్, మానసిక ఆందోళనలు, పరీక్షా భయం వంటి సమస్యలు ప్రతి కుటుంబాన్ని విద్యావ్యవస్థను తాకుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినూత్నంగా స్కూల్ విద్యార్థులకు కెరియర్ మరియు మానసిక ఆరోగ్య కౌన్సిలర్స్ నియామకం చర్యను చేపట్టడం శ్లాఘనీయమని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్వచించుకోలేకపోవడం,సరైన కెరియర్ ఎంపికలో అయోమయానికి లోనవడం వల్ల వారికి ఒత్తిడి పెరుగుతోంది.ఈ కౌన్సిలర్స్ విద్యార్థులకు విజయ సూత్రాలు, లైఫ్ స్కిల్స్, క్రమశిక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు.ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని విద్యార్థులు పొందగలుగుతారు.అలాగే,సాంఘిక అనుసంధానత, సంబంధాల నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ వంటి అంశాలలో కౌన్సిలింగ్ ఉపయోగపడుతుంది. విద్యార్థుల ఆత్మహత్యలను నివారించటానికి ఎంతో సహకరిస్తుంది.ఇలాంటి సమగ్ర చర్యలు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వారి భవిష్యత్తును నిర్మాణాత్మకంగా మలచడానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఇది ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శవంతమైన చర్యగా నిలుస్తుందని తిరుపతిరావు అన్నారు.

### ఎమ్మెల్సీ కవితను కలిసిన

## బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పేరాల కృపాకర్ రావు

**వేములపల్లి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పేరాల కృపాకర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ లింగమంతుల స్వామి ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాబోతుందని



ధీమా వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. దేశంలోనే రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిలా నిలిచిపోయారన్నారు.

## ఆర్ కొత్తపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం

**రూ 2 లక్షల ఆస్తి నష్టం**

**అగ్నికి కాళీ బూడిదైన ఇంటిని చూపుతున్న బాధితుడు ఓబన్న**





**రుద్రవరం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** మండలం లో ఆర్ నాగులవరం గ్రామపంచాయతీ లోని ఆర్ కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో వంట సామాగ్రి, దుస్తువులు, ధాన్యంతో పాటు లక్ష రూపాయల నగదు రూ2 లక్షల రూపాయలు నష్టం సంభవించిందఅని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ఎద్దుల ఓబన్న అనే వ్యక్తి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంబంధించి అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సమాచారం తెలిసిన వెంటనే రెవిన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే ఆళ్లగడ్డ అగ్నిమాపక దళ సిబ్బంది మంటలను అదుపు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు ఎద్దుల ఓబన్న మాట్లాడుతూ అధికారులు, నాయకులు స్పందించి తమ వంతు సహాయ సహకారా అందించాలని కోరారు.

### రమక్క కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వైసిపి నాయకులు వేణు రెడ్డి

**హిందూపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** స్థానిక హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లి కి చెందిన వైసిపి వీరాభిమాని మాల రామక్క అనారోగ్యంతో మృతి చెందింది..ఈ సందర్భంగా, ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించి, ఆమె కుమారులను ఓదార్చి, దహన సంస్కారాలకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం జి శ్రీనివాస రెడ్డి, వార్డు ఇంచార్జ్ న్యాత రెడ్డి, సద్లపల్లి శబరీష్ రెడ్డి, కురుబ జయప్ప, నవీన్ రెడ్డి, తిమ్మప్ప, అశ్వర్థప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం ఆదికవి నన్నయ వర్సిటీ

## నూతన వీసీ గా ఆచార్య ఎస్. ప్రసన్న శ్రీ

**తూర్పుగోదావరి /రాజానగరం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ సత్తుపాటి ప్రసన్నశ్రీ ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రసన్నశ్రీ ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలను కాపాడుకునేందుకు విశేష కృషి చేసి భగత, గదభ, కొలామి, కొండ దొర వంటి 19 గిరిజన భాషలకు లిపి రూపొందించిన తొలి మహిళామూర్తిగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ నిలిచారు. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 38 సంవత్సరాల బోధనా



అనుభవంలో ఎన్నో భాషా, సాహిత్య సంస్కరణలకు కృషి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 10 సెమినార్లు నిర్వహించి, 60 సెమినార్లుకు హాజరయ్యారు. 125 పరిశోధన వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి. ప్రసన్నశ్రీ చేసిన సేవలకు నిదర్శనంగా బెస్ట్ టీచర్ అవార్డ్స్, బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు, గిరిజన అరక బ్రహ్మ, దళిత సాహిత్య అకాడమి అవార్డు, ఉమెన్ అచీవర్స్ అవార్డు, నారీశక్తి అవార్డు, ఇండియన్ ఇండిగేనోస్ స్క్రిప్టేర్ అవార్డు వంటి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెకు లభించాయి. విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా, పరిశోధకురాలిగా, సెమినార్స్, వర్క్ షాప్స్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ నిత్య భాషా, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా నియమించడం జరిగింది.

# మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**రైతు సంఘం డిమాండ్**

**కౌతాళం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** మండలంలో ఈ సంవత్సరం వర్షాలు ముందుగా రావడం వల్ల రైతులు అందరూ మిరప పంటను వేయడం జరిగింది. కౌతాళం




మండలంలో దాదాపు 8,9 వేల ఎకరాలలో మిరప పంటను సాగు చేసినారు. ఎకరాకు రూ 1.50 నుంచి 2 లక్షల రూపాయల పైచిలుకు పెట్టుబడి పెట్టినారు . సేద్యము, విత్తనాలు ,ఎరువులు, పురుగు మందులు, ధరలు ఎక్కువగా ఉన్నందున మరియు తెగులు వల్ల కూడా మిరప రైతులు చాలా నష్ట పోయినారు. దిగుబడి ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలు రావడం లేదు. ఆ వచ్చిన మిరప దిగుబడికి కూడ ధర క్వింటాలుకు 9000 నుంచి 12 వేల రూపాయలు కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎగుమతిని రద్దు చేయడం వల్ల ధర పూర్తిగా పడిపోయింది. రైతులను దృష్టిలో ఉంచుకొని ఎగుమతి పెంచి క్వింటాలకు 50,000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని కోరుతున్నారు. రైతులు మిరప పంట కోసం బ్యాంకులో తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, మిరపకు క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, మిరప రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం నాయకులు ఉలిగయ్య, హనుమంతు ,వీరేష్ ,మా భాష రామలింగ తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**దేవనకొండ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



హెచ్చరించారు. ఈ సంధర్భంగా మంగళవారం దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల విద్యా ర్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నట్ల యితే పోలీసుల దృష్టికి తీసుకువచ్చే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్ ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చామన్నారు. వివిధ కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తించే విధంగా ఆదేశించామన్నారు. అధే విధంగా ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వంశీనాథ్ , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ కృషితో పారిశ్రామిక అభివృద్ధి

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 18సూర్య న్యూస్** నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న స్థానిక కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కృషితో కాకినాడ నగరం




పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించను0దని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో కాకినాడ పోర్టులో నార్వేకి చెందిన క్రౌన్ ఎల్ ఎన్ జి సంస్థ రూ. 9 వేల కోట్ల భారీ పెట్టుబడితో గ్యాస్ ఇంపోర్ట్ టెర్మినాలను నెలకొల్పను0దని అన్నారు. ఇటువంటి భారీ ప్రాజెక్టుల వలన స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు వాణిజ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఐదు కోట్ల ప్రజలు మన మీద నమ్మకం పెట్టుకుని గత ఎన్నికల్లో నూటికి నూరు శాతం జనసేన పార్టీ అభ్యర్థులను ఎన్నుకున్నందున వారి ఆశయాల మేరకు పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అభివృద్ధిపై దృష్టి సారించారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తారన్న ఆశాభావాన్ని అడబాల వ్యక్తం చేశారు.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను... పకడ్బందీగా నిర్వహించండి

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్**

**నంద్యాల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్





కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళ వారం రుద్రవరం మండ లం బీరవోలు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ ఏడీ జయరాజ్, మండల తాసీల్దార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి అభ్యంతర లేని ధ్రువీకరణ మంజూరు విషయంపై సంబంధిత స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

# భారీ స్కాంలో పోలీస్‌లు..!

## వారంలో ముగించిన దర్యాప్తు... కోట్లలో డబ్బులు మీడియా ముందుకు ఇద్దరే నిందితులు

**భార్యలు తప్పు చేస్తే భర్తలకు శిక్ష..తెలని పెద్ద తలకాయలు బేరాలు..!...28 లక్షల డబ్బులు బాధ్యతలకు చెందేనా..? పోలీస్ వసం ఐయేనా...?**

**షేర్ మార్కెట్ మనీ స్కీమ్ ముద్దాయిలు షేక్ సుభాని,యలసిరి బ్రహ్మానందం లు అరెస్ట్**

**నెల్లూరు బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** కావలి మనీ స్కాం లో ఎన్నో అనుమానాలు... నివృత్తి కానీ ఎన్నో ప్రశ్నలు.. ఓ పక్క షేక్ మహబూబ్ సుభాని అంగవైకల్యుడు అని ప్రచారం జరుగుతున్న వేళ.. పోలీసుల ముందుకు సుభాని ఏ విధంగా నిలబడ్డాడు అనే ఒక ప్రశ్న..17 మంది నిందితులు ఉండగా కేవలం ఇద్దరిని మాత్రమే పట్టుకొని హడావుడిగా మీడియాకు అప్పజెప్పడంలో ఎన్నో అనుమానాలు ...ఇందులో ఏమైనా పెద్ద తలకాయని తప్పించేందుకు వీళ్లిద్దరిని ముసుగేసి నిలబెట్టారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు.. 10 దాటిన నిందితుల వరుస క్రమంలో 17 నెంబర్ గా ఉన్న యలసిరి బ్రహ్మానందం ను మీడియా ముందుకు ప్రవేశపెట్టార...మిగిలిన నిండితులు ఎక్కడ అనే ప్రశ్నలు కావలి పట్నంలో చర్చలకు దారితీస్తున్నాయి.. వివరాల్లోకెళ్తే నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లో సుమారు 200 కోట్ల రూపాయల షేర్ మార్కెట్ ట్రేడింగ్ వ్యాపారం బెడిసి కొట్టింది. పట్టణంలో సంచలనం కలిగించిన సుమారు 200 కోట్ల రూపాయలు ప్రజల చేత షేర్ మార్కెట్ ట్రేడింగ్ వ్యాపారం ముసుగులో కట్టించుకొని మోసం చేసిన మనీ స్కీం మోసగాళ్లు %ూ%.1 ముద్దాయి షేక్.మహబూబ్ సుభాని,%ూ%.2 ముద్దాయి యలసిరి బ్రహ్మానందం లను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి శ్రీధర్ తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్,రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు,ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్,రెండవ పట్టణ సిఐ గిరిబాబు తన సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ కావలి మండలం లోని గౌరవరం దగ్గర ఎన్ హెచ్ 16 సమీపన లారీ పార్కు వద్ద 16వ తేదీ రాత్రి ఏ వన్ ముద్దాయి షేక్ మహబూబ్ సుభాని,ఏ టు ముద్దాయి యలసిరి బ్రహ్మానందం లను అరెస్టు చేసినట్లు తెలిపారు. మనీ స్కిన్ బ్యాంకు ఖాతాలలో ఉన్న 5,35,92,126 రూపాయలను సీజ్ చేసినట్లు చెప్పారు. 5,74,51,00 రూపాయల ఆస్తులను గుర్తించామని తెలిపారు. 28,48,600 రూపాయలను గుర్తించామని తెలిపారు. మనీ స్కీం నిర్వాహకుడు ప్రధాన ముద్దాయి షేక్ మహబూబ్ సుభాని బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన వారని తెలిపారు. ఆన్ లైన్ షేర్ మార్కెట్ ట్రేడింగ్



ముసుగులో ప్రజలను మభ్యపెట్టి మొదట కాకినాడలో వ్యాపారం ప్రారంభించి కోట్ల రూపాయలు ప్రజల చేత ఏజెంట్ల ద్వారా కట్టించుకొని పారిపోయారని తెలిపారు. కాకినాడ పోలీస్ స్టేషన్లో ఒక చీటింగ్ కేసు సుభానిపై నమోదు అయిందని తెలిపారు. తరువాత తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో షేర్ మార్కెట్ ట్రేడింగ్ వ్యాపారం ముసుగులో కోట్ల రూపాయలు ప్రజల చేత ఏజెంట్ల ద్వారా కట్టించుకొని పారిపోయారని తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతూ ఎక్కడ అరెస్టు కాకుండా 2021 నవంబర్లో కావలికి వచ్చి ముసునూరు ప్రాంతంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని తన చీటింగ్ మనీ స్కీమ్ వ్యాపారం ప్రారంభించారని తెలిపారు. తన మాటల గారడీ తో ఏజెంట్లను తయారు చేసుకుని ప్రజల చేత కోట్ల రూపాయలు కట్టించుకుని మరో రెండు నెలలలో పారిపోదామని ప్రయత్నం చేశారని గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేయకుండా షేర్లు కొంటున్నట్లు అమ్ముతున్నట్లు నమ్మించి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఈ కేసును కేవలం 12 రోజులలో సుమారు 12 కోట్ల రూపాయలను రికవరీ చేసి ప్రధాన ముద్దాయిలను అరెస్టు చేసి కేసు గుట్టు రట్టు చేసిన రూరల్ సీఐ జి.రాజేశ్వరరావును ప్రత్యేకంగా డీఎస్పీ శ్రీధర్ అభినందించారు.

**పోలీసులపై ప్రజలు అసహనం:-** భారీ స్కాం లో పోలీస్ లు ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు పట్టణ ప్రజలు. సమాజానికి అవేర్నెస్ చేయాల్సిన పోలీసులే ఈ స్కాముల్లో ఏజెంట్లుగా ఉండడం పట్ల సమాజంలో పోలీసులపై ఉన్న విలువను తగ్గించేస్తున్నాయి.. తమ మీదకు వచ్చేసరికి వారం లో దర్యాప్తు ముగించేసారని పలువురు పట్టణంలో చర్చించుకోవడం విశేషం. కోట్లలో డబ్బులు.. మీడియా ముందుకు ఇద్దరే నిందితులు.. కానిస్టేబుల్ గా ఉన్న ఇద్దరి భార్యలు తప్పు చేస్తే భర్తలకు శిక్ష లు వేసి మమా అనిపించారట... కింద స్థాయి ఉద్యోగులను బలి చేసి పై స్థాయిలో ఎవరిని తప్పించాలో అనే ఒక చర్చ పట్టణంలో వినిపిస్తుంది 28 లక్షల రూపాయలు బాధితులకు చెందేనా..? పోలీసులు వసం ఐయేనా...? అనే ప్రశ్నకు నివృత్తి కాలేదట..పట్టణంలో వాట్సఅప్ గ్రూపుల్లో ఒక్కసారిగా మనీ స్కీం కావలి పట్టణంలో కుదిపేసిన ఘటన పోలీసులు తక్కువ సమయం చేదించడం అభినందనీయం.

**ఎకో సెన్సిటివ్ జోన్ లో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా**

## భవిష్యత్తులో చేపట్టబోయే పనులకు సంబంధించి

# జోనల్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం ఫిబ్రవరి 18సూర్య న్యూస్ :** ఎకో సెన్సిటివ్ జోన్ లో మాస్టర్ ప్లాన్ రూపొందించడం పై మంగళవారం కలక్టరేట్ ఛాంబర్ లో అటవీ, రెవెన్యూ,





పర్యావరణ, పర్యాటక, పరిశ్రమలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారు లతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ వైల్డ్ లైఫ్ సాంక్ష్యూరి పరిధిలో ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని గ్రామాలలో పర్యావరణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా భవిష్యత్తులో చేపట్టబోయే పనులు సంబంధించి ఆయా శాఖలు మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ఆయా శాఖలు అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి పనులకు ముందుగా పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ లో చేపట్టకూడనవి, అనుమతించేవి, నియంత్రణ కలిగిన వాటిపై ఆయా శాఖలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డిఓ కె.స్వాతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటకశాఖ అధికారి జి రామ లక్ష్మణరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## బండలాగుడు పోటీల్లో....

# విజేత శనిగపల్లి, రేమట వృషభాలు

**దేవనకొండ ఫిబ్రవరి 18సూర్య న్యూస్** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కొలువైన హజరత్ దివానే మస్తాన్ వలి దర్గా ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన



అంతర్రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను సర్పంచ్ షేకమ్మ కుమారుడు బాబు, నిర్వాహకులు తిక్కయ్య, మస్తాన్ మంగళవారం ప్రారంభించారు. రాతి దూల లాగుడు పోటీల్లో విజేత శనిగపల్లి,రేమట వృషభాలు 4679 అడుగులు లాగి మొదటి విజేతగా నిలిచాయి. దాతలు నజీర్. ఖాదర్ బాషా 50 వేల బహుమతి, రేమట గ్రామానికి చెందిన వృషభాలు 4687 అడుగులు లాగి రెండవ విజేతగా నిలవడంతో దాత బేల్దారు మస్తాన్ రూ 40000 అందించాడు. లక్ష్మీ పల్లి, సీసం గుంతల, అలగనూరు వృషభలు 4500 అడుగులు లాగి మూడో విజేతగా నిలిచాయి.. దాతలు హనుమంత రెడ్డి, సోమన్న 25000 అందించారు. కొత్త బురుజు గ్రామానికి చెందిన వృషబాలు4250 అడుగులు లాగి నాలుగవ విజేతగా నిలిచాయి.. వెంకట సాయి ట్రేడర్స్ రూ. 15 వేల బహుమతి అందించారు. మల్యాల గ్రామానికి చెందిన వృషభాలు 3790 అడుగులు లాగి 5 వ విజేతగా నిలవడంతో దాత దాత మాదన్న 10,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకప్ప,చంద్రశేఖర్, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం ..సయ్యద్ సమీ ధర్నా

## వక్ఫ్ ఆస్తుల్ని కాపాడాలి..లేకపోతే తీవ్రంగా ఉద్యమిస్తాం...ముస్లిం ఐక్యవేదిక సభ్యుల హెచ్చరిక

## కోటమిట్ట నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన.. కలెక్టరేట్ ఎదుట ధర్నా

**నెల్లూరు ఫిబ్రవరి 17 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్లోని వందల కోట్ల విలువ చేసే వర్ఫ్బ ఆస్తులను పరిరక్షించాలని నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ మైనార్టీ సర్ అధ్యక్షుడు సయ్యద్ సమీర్ హుస్సేన్ సోమవారం ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు భారతదేశం లో లక్షల ఎకరాల వక్ఫాస్తులు ఉన్నాయని చెబుతున్న అందులో చాలా వరకు అనే ప్రాంతం అయ్యాయని కోర్టు కేసుల్లో బంధీ అయి ఉన్నప్పటికీ వాటి పైన కూడా ఎటువంటి స్పష్టత లేని సమాచారం ఉందని అన్నారు బిజెపి ప్రభుత్వం వర్ఫ్బ చట్టం సవరణ బిల్లు 2024 ప్రవేశ పెట్టడం దాన్ని జేపీసీ కమిటీకి పంపడం 6 నెలల తర్వాత వర్ఫ్బ జె పి సి కమిటీ రిపోర్ట్ను రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులను నిరసనలను ఆందోళన మధ్య కమిటీ రిపోర్ట్ను ఆమోదించడం జరిగిందని తెలిపారు అయితే ఎన్డీఏ పార్టీలు బహిరంగంగా వక్స్ చట్టం సవరణ వల్ల ముస్లిం సమాజానికి మరియు వర్ఫ్బ చట్ట ప్రక్షాళన జరుగుతుందని





చెబుతున్న వాస్తవాన్ని వక్స్ జేపీసీ కమిటీలో ప్రతిపక్ష ఎంపీలు 44 ప్రతిపాదనలతో ఏ ఒక్కరు కూడా ఆమోదించకపోవడం కేవలం బిజెపి సభ్యులుగా ఉన్న ఎన్డీఏ 14 మంది ప్రతిపాదనను ఆమోదించడం చూస్తుంటే ఇదేదో పెద్ద కుట్రలాగే ఉందని మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలుగా ఎందరో ముస్లిం మతపెద్దలు సేవా సంఘాల వారు రాజ్యాంగవాదులు ప్రజాస్వాములు లౌకికవాదులు వివిధ రాజకీయ పార్టీల వారు ముక్తకంఠంతో అభిప్రాయం అభివర్ణించారని చెప్పారు నెల్లూరు పట్టణంలో వర్ఫ్బ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకంగా నిరసన నిర్వహించడం జరిగిందని రెండవ బడ్జెట్ సమావేశంలో మార్చి 10 నుండి మొదలుకానుందా అని భవిష్యత్ కార్యాచరణ పార్లమెంట్లో తీసుకునే నిర్ణయాన్ని ఆధారంగా తీసుకొని ప్రతిపక్షాలు చెబుతున్న సవరణను స్వీకరించకపోతే మా ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో మరియు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు నెల్లూరు జిల్లాలోని ఉన్న వర్ఫాస్తులు ఇంచ్ కూడా అన్యకాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.

## సబ్సిడీ ద్వారా డ్రిప్,స్ప్రింకర్లు

# వినియోగించుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి

**సి బెళగల్ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** మండలంలోని కంబదహాలు, మరియు సి బెళగల్ రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి గారు జి .మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ రైతు సోదరులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం రైతు రిజిస్ట్రీ నమోదును, రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియ జేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ పైన డ్రిప్,స్ప్రింకర్లు అందజే యుచున్నారని తెలియజేశారు. 5 ఎకరంలోపు కలిగిన రైతులకు 90 శాతం సబ్సిడీ పైన డ్రిప్పు ,స్ప్రింకర్లు అందజేయుచున్నారని తెలియజేశారు. కావలసిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు విహెచ్ఎ,శశి దేవి,ఎంపీఇఓ సునంద, వెంకటేశ్వర్లు,రైతు సోదరులు పాల్గొన్నారు.





## తహసిల్దార్ కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి పత్రం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి18 సూర్య న్యూస్ :** మైలవరం మండలం మొరుసుమల్లి గ్రామపంచాయతీ పరిధిలో ములకలపెంట గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కేసులో ఎటువంటి సంబంధంలేని వడ్లపూడి సంసోన్ మాదిగను మైలవరం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అక్కడ కొట్టడమే కాకుండా అతనిని హింసించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దారుకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి దావీదు మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. తహసీల్దార్ కి వినత పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిరాల గోపి మాదిగ, ముక్త్యల గ్రామ నాయకులు యాంపొంగు అదాం మాదిగ, బలుసుపాడు గ్రామ నాయకుడు అమ్మనబోయిన నాగరాజు మాదిగ, ఎస్సీ సేల్ సీనియర్ నాయకులు వేమవరపు ఆర్లయ్య మాదిగ, బోయ రంజిత్ మాదిగ, అన్నేపాక దుర్గ మహేశ్వరరావు మాదిగ,కోట ప్రభూజి మాదిగ, అన్నపాక పవన్ కార్తీక్ మాదిగ, గొర్రెపాటి బల్లియ్య మాదిగ, ఏ హరీష్ మాదిగ,మాతంగి సిద్దు మాదిగ, తోటపల్లి లలితరామ్ మాదిగ, పైడిముక్కల పండు మాదిగ, ఉలవలపూడి సునీల్ మాదిగ, ఎం జాషువా మాదిగ, బి అజయ్ మాదిగ, చందు మాదిగ, జి సత్య మాదిగ,రోలకంటి మనోజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్ పైన

# అవగాహన సదస్సు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న సత్యా దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే తల్లిదండ్రులకు ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్ మరియు ఆటిసమ్ పైన అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కాకి నాడ ఐడిఎ కార్యదర్శి డా. అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ" ఆస్పెర్గర్ సిండ్రోమ్ను ఇప్పుడు ఒక ఆటిస్టిక్ రుగ్మతగా సూచిం చారని ఈ సిండ్రోమ్ ఉన్నవారు ముఖ కవళికలు, శరీర భంగిమలు మరియు సంజ్ఞలు వంటి బహుళ అశాబ్దిక ప్రవర్తనల గుర్తించడం లో బలహీనంగా ఉంటారని ఆనందం లేదా విజయాలను ఇతరులతో పంచుకోవడానికి ఇష్టం లేకపోవడం ఉదాహరణకు ఆసక్తి ఉన్న వస్తువులను తీసుకురావడం లేదా ఎత్తి చూపకపోవడం సామాజిక లేదా భావోద్వేగ అన్యోన్యత లేకపోవడంఅసాధారణ కంటి పరిచయం దూరంగా ఉండటంపేరు పెట్టి పిలిచినప్పుడు తిరగలేకపోవడంసూచించడానికి లేదా చూపించడానికి సంజ్ఞలను ఉపయోగించడంలో వైఫల్యంఇంటరాక్టివ్ ప్లే లేకపోవడం తోటివారి పట్ల ఆసక్తి లేకపోవడం ఆస్పెర్గర్ సిండ్రోమ్ యొక్క లక్షణాలు అని తెలిపారు. ఈ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులకు వైద్య చికిత్సలో ఎక్కువ భాగం మానసిక వైద్య నిపుణుల చే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (సీబీటి) చేయించవచ్చని ఇది మెదడు యొక్క నైపుణ్యాలను పెంచుతూ ఆందోళనను తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ సిడిహెచ్ కన్వీనర్ డా. శ్రీవల్లి ,డా పద్మావతి ,డా.నాగేంద్ర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాదంతో..10 ఎకరాల కంది పంట దగ్ధం

**గోరంట్ల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** అగ్నిప్రమాదంతో చేతికొచ్చిన 10 ఎకరాల కంది పంట మరియు నూర్పిడికి ఏర్పాటుచేసిన కంది కాయ కుప్పలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన గోరంట్ల మండల పరిధిలోని వానవోలు తాండ గ్రామ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.... వానుగోలు తండాకు చెందిన కుంటి సోమలానాయక్ తిప్పే నాయక్ రామచంద్రనాయక్ సంబంధించిన పది ఎకరాల కంది పంట కోతకు వచ్చింది. అలాగే నూటికి ఏర్పాటుచేసిన కంది కాయల కుప్పలు అనుకొని పరిసరాల్లో బీడు భూములు ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఈ బీడు భూములు లో ఉన్న గడ్డికి నిప్పు పెట్టగా దీనికి తోడు గాలులు వీస్తుండడంతో పెద్ద ఎత్తున కంది పంటలకు నూర్పిడి కుప్పలకు నిప్పులు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు పరిసర ప్రాంతాల రైతులు నిప్పులు ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించిన వీలుకాక పోయింది. దీంతో బాధిత రైతులకు లక్షల్లో పంట నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని గ్రామస్తుల కోరుతున్నారు.





## ఈనెల 23న విజయవాడలో జరుగు విలీన సభను

# విప్లవ శ్రేణులు విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ కంటే దారుణంగా బిజెపి కాలంలో దేశం ఆర్థిక సంక్షోభం...నేటి కాలంలో విప్లవకార్ల ఐక్యత అత్యంత ఆవశ్యకం**

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ**

**రంపచోడవరం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ 2013లో నిర్మాణ సమస్యల కారణంగా రెండుగా చీలిపోయింది. ఆనాడు చీలిపోయిన రెండు పార్టీలు నేడు తిరిగి పునరేకీకరణ జరిగి ఐక్యమవుతున్నాయి. ఈనెల 23న విజయవాడలో మాకినేని బసవపు న్నయ్య భవన్ లో విలీన సభ జరుగుతుంది. ఈ సభ కోసం ముద్రించిన పోస్టర్లను, కరపత్రాలనుతున్నారు గ్రామ పంచాయతీ మామిడివలస గ్రామం లో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ -ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పల్ల వెంకట నాయుడు, బొజ్జి రెడ్డి, శ్రీదేవి, గ్రామ సర్పంచ్ విజయ భాస్కర్, ఉప సర్పంచ్ పాల్గొన్నారు. న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పల్ల వెంకట నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై పన్నుల భారం, ధరల భారం మోపుతూ అంబానీ, ఆదానీ లాంటి పెద్ద పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ, దేశాన్ని లూటీ చేయడానికి అవకాశాలు కల్పిస్తుందని, ప్రజలను మౌలిక సమస్యల నుండి పక్కదారి పట్టించడానికి మతవిద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. ఉత్తర భారత దేశంలో, ఈశాన్య





భారతదేశంలో మత కలహాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ అందుకు తాజా ఉదాహరణని ఎత్తిచూపారు. వ్యవసాయాన్ని పెట్టుబడిదారులకు అప్పచెప్పడానికి నూతన జాతీయ వ్యవసాయ విధానాన్ని తీసుకురావాలని చూస్తున్నారని, కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ కంటే దారుణంగా బిజెపి కాలంలో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది అని, రూపాయి విలువ మరింత దిగజారి, ద్రవ్యోల్బణం పెరిగి, ధనవంతులు మరింత ధనవంతులు గాను, పేదల మరింత పేదలకు దిగజారారని విమర్శించారు. ఇలాంటి పాసిస్ట్ పాలనలో దేశ ప్రజలకు విప్లవకారుల ఐక్యత అత్యంత ఆవశ్యకమైన, దేశ ప్రజలు తాముపై సాగుతున్న దోపిడి, పీడనల నుండి విముక్తి కావాలంటే విప్లవాలే శరణ్యమని వెంకట నాయుడు అన్నారు. ఈనెల 23న విజయవాడలో జరుగు విలీన సభను విప్లవ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూములతో

# వ్యాపారాలు చేస్తే సహించం

**కావలి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూములతో వ్యాపారాలు చేస్తే సహించము అని అధికారులు పేర్కొన్నారు. కోవూరుపల్లి చెరువు పక్కన రియల్ ఎస్టేట్ వ్యాపారస్థుల చాలా మంది చెరువు భూములు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ఈవిషయంపై కోవూరుపల్లి చెరువు పక్కన 335, 333 సర్వేనంబర్ రోడ్డు పక్కన వారికి ఇచ్చిన స్థలం 12 ఎకరాలు అయితే దానిని 50 ఎకరాలు చేసి చుట్టూ గోడలు కట్టి చెరువు మధ్యన గోడలు కట్టి ఉండగా ఈవిషయంపత్రికలలో కూడా రావడం జరిగిందన్నారు. దాని మూలంగా ఒక ఎకరా, రెండు ఎకరాలు తొలగించడం జరగగా దాదాపు పూర్తిగా తొల గించాలని రాష్ట్ర లోకయుక్తలో చైర్మన్ జస్టిస్ లక్ష్మరెడ్డి నాయకత్వంలో ఉన్న వారికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఫిర్యాదు చేయడం జరగగా మంగళవారం రెవెన్యూ అధికా రులు, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు , సచివాలయ అధికారులు, సర్వేనంబర్‌లలో కొలతలు తీసుకొని పరిశీలించారు. ఈకార్యక్రమంలో కోవూరుపల్లి రైతులు ఇందుపూరు రాము, నాటకరాణి భాస్కర్, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి , ప్రసాద్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు. బుధవారం కూడా సర్వే చేసి చెరువు భూములు అన్యాక్రాంతమైతే స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలియచేసారు.







## ఏప్రిల్ 6న శ్రీరామ నవమి రోజున

# జరగబోవు భారీ బైక్ ర్యాలీ

**శ్రీరామ ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా ఎంపికైనపతివాడ రామరాజు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి18 సూర్య న్యూస్:** ఆర్యాపురం లో శ్రీ రామ ఉత్సవ సమితి కార్య వర్గ సమావేశం శ్రీ రాజేంద్ర సేవా సమితి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా 2025 ఏప్రిల్ 6 న శ్రీరామ నవమి రోజున జరగబోవు భారీ బైక్ ర్యాలీ ఉత్సవము కొరకు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈసారి ఇరవై ఐదు వేల బైక్ లతో జరిగే విధంగా ఏర్పా ట్లు చేస్తామన్నారు. ఆ తదనంతరం రాబోవు రెండు సంవత్సరాలకు కొత్త కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగం గా అధ్యక్షులు ప్రముఖ న్యాయ వాదిపతివాడ. రామరాజు ను, ఉపాధ్యక్షులుగా టెడ్లెన్స్ ఐ.టీ.సొ ల్యూషన్స్ అధినేత రాంకుమార్. రామదేవును మరియు సత్య దేవ నర్సరీ పుల్లా. రాజశేఖర్ ను ,కార్యదర్శి గా ప్రముఖ వ్యాపారి యడ్లపల్లి .అయ్యప్ప స్వామిని , సహ కార్యదర్శి న్యాయ వాది కె.ఎల్. భవాని నీ , కోశాధికారిగా ఆడిటర్ తాడోజు.సాయి కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులుగా దినేష్ వైష్ణవ్, మదర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అధినేత గండేపూడి.సురేష్ ప్రముఖన్యాయవాది. తవ్వల. వీరేంద్రనాథ్,ప్రముఖ సేవా సంస్థ అమ్మఒడి సేవా తరంగిణి వ్యవస్థాపక కార్యదర్శి అలికాని. సత్య శివ కుమార్ తదితరులను ఏర్పాటు చేశారు.





## ప్రకృతి వ్యవసాయం సాగును

# అలవర్చుకోవాలి : జిల్లా కలెక్టర్

**కొవ్వూరు ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** జిల్లాలోని ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు ఈ సందర్భంగా మంగళ వారం నాడు కొవ్వూరు మండలంలోని దొమ్మేరు గ్రామంలో నివసిస్తున్న నీరుకొండ సత్యనారాయణ అనే రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొమ్మేరు గ్రామానికి చెందిన నీరుకొండ సత్యనారాయణ అనే రైతు 12 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం విధానంలో పంటలను పండించడం అభినందనీయమని అని అన్నారు .



## రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే

# చర్యలు తప్పవు : సబ్ కలెక్టర్

**నందవరం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** రైతుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం నందవరం లో స్థానిక తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాహసిల్దార్ కార్యాలయం కు వచ్చే,రైతులు, ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు కార్యాలయం చుట్టూ తిప్పకుండా, త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని

# రైతులు అధిక దిగుబడులు సాధించాలని - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ







**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 18సూర్య న్యూస్ :** ఘంటసాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం, కృషి విజ్ఞాన కేంద్రం సయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కిసాన్ మేళాకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంకేతిక పరిశోధనలు రైతులకు చేరువ కావాలన్నారు. ముఖ్యంగా విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లలో నూతన సాంకేతికతను ఎప్పటి కప్పుడు రైతులు అవగాహన కల్పించుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని రైతులు సాగులో వినియో గించుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ రైతులను ఉద్దేశించి అన్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను 2 వేల మందికి పైగా రైతులు సందర్శించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, వ్యవసాయ పనిముట్లపై అవగాహన కల్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఆర్. శారద జయలక్ష్మి దేవి, విస్తరణ సంచాలకులు డా. జి. శివ నారాయణ, పరిశోధనా సంచాలకులు పీ.వీ సత్యనారాయణ, వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త వి సత్యప్రియ లలిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్. పద్మావతి, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి తదితరులు ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఘనంగా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా

# జన్మదిన వేడుకలు

**హిందూపురం ఫిబ్రవరి 18సూర్య న్యూస్** కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా 64 వ జన్మ దినం వేడుకలు మంగళవారం



ఘనంగా జరుపుకొన్నారు. హిందూపురం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్. యం.ఇ. కిఫాయతుల్లా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. చిన్న పత్రికలు, జాతీయ పత్రికలు, వివిధ ఛానల్ మీడియా ప్రతినిధులు డిసిసికు ప్రత్యేకంగా జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభ సందర్భంగా ఆయనకు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.యం. యచ్ ఇనాయతుల్లా రాబోవు కాలంలో మరిన్ని జన్మదినం వేడుకలు జరుపుకోవాలని ఆరోగ్యంగా వుండాలని జిల్లా ప్రజలు భగవంతుణ్ణి కోరారు. అదే విధంగా మరెన్నో పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు,నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గోన్నారు.

### విద్యార్థినీ విద్యార్థులు మంచి లక్ష్యంతో

# ముందుకెళ్లండి

**హొళగుంద ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకెళ్లాలని మండల విద్యాధికారి జగన్నాథం అన్నారు. మంగళవారం సాయంత్రం



మండల కేంద్రమైన హొలగుందలో అంబేద్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, మరియు వరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.హాస్టల్లో సౌకర్యాల గురించి విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయి, మేము ఇక్కడ సంతోషంగా ఉన్నాము, విద్యార్థులు చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులకు సలహాలు సూచనలు చేస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇప్పటినుండి మంచి లక్ష్యంతో ముందుకెళితే సాధ్యపడనిది అంటూ ఏదీ లేదన్నారు. పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయితే స్వయంగా తామే వారిని గుర్తించి బహుమతులు ప్రధానం చేస్తానని ప్రోత్సహించారు.ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, మరియు గత వారంలో జరిగిన ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్. నాగరాజు, సి అర్ పి లు ఎం, లక్ష్మప్ప,తుకారం,రేణుక, సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు దుర్గయ్య, సోహెబ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కార్యకర్తలకు

# ఆరు రోజులు శిక్షణ

**గోపాలపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "అంగన్వాడీ కార్యకర్త"లకు ఈ నెల 18 నుండి 25 తారీకు వరకు 6 రోజుల



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోర్స్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ కె. నాగలక్ష్మి మాట్లాడుతూ 120 రోజుల సర్టిఫికెట్స్ కోర్స్అని, సంవత్సరానికి 40 రోజులు చెప్పిన 3 సంవత్సరాల్లో పూర్తిచేయాలని అన్నారు. ప్రతీ సంవత్సరం 12 రోజులు "ప్రత్యక్ష శిక్షణ", మిగతా 28 రోజులలో "ఆన్లైన్ శిక్షణ" ఇవ్వబడుతుందని, 6 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ లో 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల "సమగ్ర అభివృద్ధి" సాధించడానికి, ఈసిసిఈ కృత్యాలను బలోపేతం చేయడం అన్నారు. సకాలంలో కార్యకర్తలు శిక్షణను ఉపయోగించుకుని పాఠశాలలో అమలు చేసి అంగన్వాడి సెంటర్లలో విద్యార్థుల ఎన్రోల్మెంట్, గవర్నమెంట్ స్కూల్స్కి కి పంపించాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పునాది స్థాయి నుండి తల్లి తర్వాత అంగన్వాడి కార్యకర్తలతో విద్య అనేది ప్రారంభమవుతుందని, పిల్లవాడు సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా "ఈసీసీఈ కృత్యాలను అంగన్వాడి సెంటర్ లోనే అమలు చేయాలని, ఫైవ్ ప్లస్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలనందు చేర్పించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లు కార్యకర్తలే ప్రాథమిక పాఠశాలకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ జె.వి. రమణ, కె. విజయ్ కుమారి రిసోర్స్ పర్సన్స్ మెరపల నాగేశ్వరరావు, ఉచ్చుల బాలాజీ, సీఆర్పీలు కొయ్య నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అరటి తోటలు, నర్సరీని పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్** సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో అరటి తోటలు, పూల తోటల నర్సరీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు.



మంగళవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం, బోయలకుంట్ల గ్రామాలలోని అరటి తోటలు, పూల, కూరగాయల తోటల నర్సరీని పరిశీలించారు. రైతుల పొలాలను సూపర్ చెక్ చేస్తూ ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.బోయలకుంట్ల గ్రామంలో జింక నారాయణ, లక్ష్మీ దంపతుల పూల, కూరగాయ తోటల నర్సరీలను పరిశీలిస్తూ మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ ప్రశంసిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.

# కారాగారంలో కులవివక్ష ప్రదర్శిస్తే కఠిన చర్యలు

### జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్

**హిందూపురం ఫిబ్రవరి 18సూర్య న్యూస్ :** కారాగారంలో ఉండే ఖైదీల ఆరోగ్యంపై జైలు అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. కారాగారంలో ఖైదీలు అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యాధికారులతో చికిత్సలు చేయించాలన్నారు. మంగళవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉపకారాగారంలో ఉన్న ఖైదీలు, ఏ ఏ నేరాలు చేసి జైలుకు వచ్చారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు ప్రభుత్వపరంగా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాంటి ఖైదీలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి అర్హత ఉంటే తప్పనిసరిగా ఉచిత న్యాయ సహాయం కోసం సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఉప కారాగారంలో ఎవరైనా కులవివక్ష ప్రదర్శిస్తున్నారా అన్న విషయాలను నేరుగా ఖైదీలతోనే అడిగి



తెలుసుకున్నారు. జైలు అధికారులు కుల వివక్ష ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉపకారాగారంలో ఉన్న వారందరూ సమానమేనని, ఎవరి పట్ల కుల వివక్ష చూపించవద్దని ఆదేశించారు. కాగా 18 సంవత్సరాల లోపు ఉన్న, 80 ఏళ్ళు దాటిన ఖైదీలు ఎవరైనా ఉన్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం జైలు గదులు, వంటగది, శుద్ధ జల ప్లాంటు, న్యాయ సహాయ కేంద్రం తదితర వాటిని శివప్రసాద్ యాదవ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఖైదీలకు నాణ్యమైన శుచి, శుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే ఖైదీలకు ఆహార పదార్థాలను సిద్ధం చేసేందుకు సరఫరా అవుతున్న నిత్యావసరాలు, కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నవేరా, పారా లీగల్ వాలంటీర్ సురేష్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలలో భూముల రీసర్వేని

# పరిశీలించిన రెవెన్యూ అధికారి

**యాడికి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** రెవెన్యూ డివిజనల్ అధికారి గుంతకల్లు ఎ. బి. వి. ఎస్. బి.శ్రీనివాస్ మంగళవారం యాడికి మండలం చందన రెవెన్యూ గ్రామంలోని



దయ్యాలమడుగు గ్రామ సర్వేనెంబర్ 435 లో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని సందర్శించి రీ సర్వే గ్రామ టీమ్ లకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది మరియు గ్రామ రైతులకు కూడా రీ సర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తూ భూమికి గల ఏ సమస్య అయినా రీ సర్వేలో పరిష్కరించుకోవడానికి అవకాశం కలదని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపి ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, గుంతకల్లు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి , రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ రాజ్ కుమార్, మండల సర్వేయర్ శేష సాయి, గ్రామ రెవెన్యూ అధికారులు నరసింహ రాజు మరియు రాందాస్, గ్రామ సర్వే రాజశేఖర్ రెడ్డి మరియు ఇతర ఇతర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### పిల్లల్లో బాల్యం నుండే విద్యాభ్యాసం

# మెరుగుపడాలి

### : మండల విద్యా శాఖ అధికారి

**హిందూపురం ఫిబ్రవరి 18సూర్య న్యూస్** పిల్లల్లో బాల్యం పునాదిదశ నుండి విద్యాభ్యాసం మెరుగుపడాలని మండల విద్యా శాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. హిందూపురం



పట్టణంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల లో జ్ఞాన జ్యోతి కార్యక్రమం భాగంగా, మున్సిపాలిటీ, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం మండల విద్యాధికారి ,శిక్షణ కోర్సు డైరెక్టర్ గంగప్ప, స్థానిక సిడిపిఓ శాంతి ప్రారంభించారు.ఈ సందర్భంగా యం ఈ ఓ , సిడిపిఓ శాంతి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 అమలు లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యా సంస్థల సహకారంతో జ్ఞానజ్యోతి పేరుతో అంగన్వాడీ కార్యకర్తలకి 120 రోజులపాటు వివిద రకాల శిక్షణలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా మొదటగా అరురోజుల శిక్షణ కార్యక్రమం చేపట్టిందన్నారు.ముఖ్యంగా పూర్వ బాల్యదశ నుండి విధ్యపట్ల ఆవశ్యకతను కల్పించేలా ఆటపాట కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు గా తీర్చిదిద్దాలని కోరారు. రానున్న కాలంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సమీప పాఠశాలలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు. ఈ శిక్షణ లో పలు అంశాలపై జిల్లా రీసోర్స్ పర్సన్స్ లు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో యోగ ఉపాధ్యాయురాలు రాజహంస, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, ఎంఈఓ 2 ప్రసన్నలక్ష్మి, డిఆర్పిలు హరిప్రసాద్, శ్రీను, గోపాల్, జనార్దన్, అనిత ,సరస్వతి, జయమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎల్ ఎల్ సి కాలువపై ఉన్న వ్యర్థాలను

# పరిశుభ్రపరచండి

**- రైతు సంఘం నాయకుల డిమాండ్**

**పంచాయతీ సర్పంచ్ మరియు సెక్రటరీ కు గ్రామస్తుల వినతి**

**హొళగుంద ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** స్థానికంగా ఉన్న ఎల్ఎల్సీ దిగువ కాలువ గట్టుపై వేస్తున్న వ్యర్థాలను పరిశుభ్రపరచాలని గ్రామ రైతు సంఘం నాయకులు సింధువాళం



కృష్ణయ్య, వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా, గ్రామస్తులు జమాపురం బసవ, బంద్రాళ్ళు వెంకటేష్, తదితరులు స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువది రంగమ్మ తనయుడు చలువాది పంపాపతి మరియు పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఊరి బయట ప్రవహించే ఎల్ఎల్సి కాలువ పై ఉదయం, సాయంత్రం పూట ఎంతో మంది గ్రామస్తులు కాలినడకన వాకింగ్ చేస్తూ ఉంటారని అయితే మాంసపు వ్యర్థాలు కోళ్ల ఈకలతో కూడిన వ్యర్థాలన్నీ కాలువ గట్టుపై వేయడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోందని వారు పేర్కొన్నారు. ఈ గట్టు పైనుండి నడవాలంటేనే దుర్వాసనతో అందరూ వెళ్లలేకపోతున్నారని సదరు అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి కాలువ గట్టు వద్ద వ్యర్థాలను వేయకుండా జాగ్రత్త పరచాలని వారు సూచించారు. అలాగే స్థానిక తేరుబజారులో సైతం ఈబీసీ కాలనీలోని కాలనీవాసులో తమ ఇంటి చెత్తను తేరుబజారులో వేస్తుంటారని వారికి సైతం అవగాహన కల్పించి చేతబళ్ళలో చెత్తను వేసి పరిశుభ్రతకు సహకారం అందించేలా స్థానికులకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఎందుకు స్పందించిన పంచాయతీ సర్పంచు మరియు సెక్రటరీలో సిబ్బందితో కలిసి పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### గండ్లేరు రిజర్వాయర్లో పి వి టి జి చెంచు గిరిజన

# మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్.** గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు వైసీపీ నాయకుల జేబులు నింపుకోవడం ఏదైనా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులు



పెట్టడం తప్ప ఏ రోజైనా చెంచుల గురించి ఆలోచించినారా అని భూమా అఖిల ప్రియ మంగళవారం నాడు చెంచుల సమావేశంలో చెప్పారు చంద్రబాబు నాయుడు గతంలో నేను టూరిజం మినిస్టర్ గా ఉన్నప్పుడు చెంచులకు కావలసినటువంటి సదుపాయాలన్నింటినీ ఇవ్వడం జరిగింది మళ్లీ ఇప్పుడు మన ప్రభుత్వం రావడం కేంద్రంతో అన్ని మాట్లాడడం చెంచులకు సబ్సిడీ అలాగే చేపలు పట్టుకునే వారికి సబ్సిడీ ఇప్పించి మార్కెటింగ్ చేసుకోవడానికి బైక్ వంటి సదుపాయాలని మళ్ళీ ఈ ప్రభుత్వం అందిస్తుందని తెలిపిన భూమా అఖిలప్రియ గారు చెంచు వారికి 40 శాతం సబ్సిడీ ఉన్న కూడా అది కూడా కట్టలేని పొజిషన్లో వారు ఉన్నారని ఐటీడీఏ వాళ్ళు ముందుకు వచ్చి హరినగరం చెంచు వాళ్లకు 41 మందికి బెనిఫిషియర్స్ కి ఇవ్వడం జరిగింది రెండు లక్షల రూపాయలతో ఫిషరీస్ నీ ఈరోజు రిజర్వాయర్లో వదలడం జరిగింది ఇంకా రాబోయే కాలంలో కూడా గిరిజనులకు సంబంధించి రాష్ట్రంలో కానీ కేంద్రంలో కానీ మాట్లాడి మీకు ఇల్లు కట్టి ఇవ్వడం మా బాధ్యతగా తీసుకొని చేస్తానని చెప్పి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

# విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం







**తూర్పుగోదావరి /కోరుకొండ (సిటీ) ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** కోరుకొండ మండలం,గాడాల,మధురపూడి గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా ఎమ్మెల్యే "బత్తుల" ఓట్లు అభ్యర్థన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. సచివాలయాలు, స్కూల్స్, హైస్కూల్స్, గ్రామంలోని విద్యావంతులను కలిసి రేపు 27 న జరిగే ఉభయ గోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును విద్యావంతుడు, విధేయుడ, సమస్యలపై అవగాహన కలిగి ప్రజాగళం వినిపించి ప్రజా సమస్యలను తీర్చగలిగే ఎన్డీఏ కూటమి పార్టీ బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి రాష్ట్రాభివృద్ధిలో అలానే మన ఉభయ గోదావరి జిల్లాల ప్రజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాలో ఉన్న పట్టభద్రులను అలానే గ్రామంలోని పట్టభద్రులను నేరుగా కలిసి కరపత్రం అందజేసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పట్టభద్రులు పాల్గొన్నారు.

# గోల్డ్ మైనింగ్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదంటూ మండిపడ్డ ఆర్డీఓ డా"భరత్ నాయక్**

**భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన రైతులు**

**పర్యావరణ పరిరక్షణ, స్థానికులకే ఉద్యోగం, ఉపాధి కల్పించాలన్న పర్యావరణ వేత్తలు**

**పత్తికొండ /తుగ్గలి ఫిబ్రవరి18 సూర్య న్యూస్** తుగ్గలి మండలం పగిడిరాయి – జొన్నగిరి గ్రామాల మధ్యలోని లీజు పొలాలలో జొన్నగిరి గోల్డ్ మైనింగ్ పై ఆంధ్రప్రదేశ్ కాలుష్య





నియంత్రణ మండలి కర్నూలు వారి ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పత్తికొండ ఆర్డీఓ డా " భరత్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ఈఈ కిషోర్ రెడ్డి,జెసిఈ మునిస్వామినాయుడు,తుగ్గలి తహసీల్దార్ రమాదేవి లు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి పగిడిరాయి,జొన్నగిరి,జీయర్రగుడి గ్రామాలకు చెందిన పలువురు రైతులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వారివారి అభిప్రాయాలను భిన్నంగా వ్యక్త పరిచారు. భూమిని కోల్పోయిన ప్రతి రైతు కుటుంబంలో ఒకరికి గోల్డ్ మైనింగ్ లొ ఉద్యోగం ఇవాలని రైతులు తెలిపారు. అలాగే భూమిని లీజుకు ఇచ్చిన వారి కుటుంబంలో ఒకరికి గోల్డ్ మైనింగ్ లొ ఉద్యోగం ఇవాలని రైతులు తెలిపారు. మూడు గ్రామాలలో నివాసం ఉన్న ప్రతి కుటుంబానికి గోల్డ్ మైనింగ్ లొ ఉద్యోగం,ఉపాధి కల్పించాలని కొంత మంది తెలిపారు. గోల్డ్ మైనింగ్ వారు మూడు గ్రామాలను దత్తత తీసుకోని, ప్రజలకు ఉద్యోగం, ఉపాధి కల్పించి, ప్రజల జీవన ప్రమానాలను మెరుగు పరచి, గ్రామాలను అభివృద్ధి చేయాలని మరికొంత మంది రైతులు తెలిపారు.రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాదంటూ పత్తికొండ ఆర్డీఓ డా" భరత్ నాయక్ మండిపడ్డాడు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ నాయకుడు రోళ్లపాడు వెంకటేష్ మాట్లాడుతూ ఓపెన్ మైనింగ్ ద్వారా ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, వాటిని ఎలా పరిష్కారం చేస్తారని ప్రశ్నిస్తూనే మగవాళ్ళలో పురుషత్వం తగ్గుతుందని వ్యాఖ్యానించాడు. దీంతో ఆర్డీఓ జోక్యం చేసుకొని రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాదంటూ అతనిపై మండిపడ్డాడు. దీంతో సభలో కాస్త గంధరగోళం నెలకొంది. పోలీసులు రంగప్రవేశంలో గంధరగోళం సద్దుమణిగింది.పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ లొ భాగంగా బఫర్ జోన్ లోని పది కిలోమీటర్ల పరిధిలో ఔషద మొక్కలు, పండ్ల మొక్కలు పెంచాలని, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలని, భూగర్భ జలాలు పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోల్డ్ మైనింగ్ లొ ఉద్యోగాలు, ఉపాధి అవకాశలు స్థానికులకే ఇవ్వాలని తెలిపారు. గోల్డ్ మైనింగ్ లొ ప్రతి భాగంలో మహిళలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశలు కల్పించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జియో మైసూర్ సర్వీసెస్ ( ఇండియా ) ప్రైవేట్ లిమిటెడ్ యండి హనుమప్రసాద్, డైరెక్టర్ మానస్ రంజన్ బిస్వాల్, ఫౌండర్ జడ్ డావినిష్ లు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, వెల్దుర్తి సీఐ మధుసూదన్ రావు ల ఆధ్వర్యంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికేర యస్ఐ లు మల్లిఖార్జున, కృష్ణమూర్తి, విజయ్ నాయక్ లు పోలీసులతో గట్టి బందొబస్తు నిర్వహించారు.

## ఆరోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

**దేవరపల్లి ఫిబ్రవరి18సూర్య న్యూస్:** మండలం లోని వివిధ అంగన్వాడి కేంద్రంలలో పనిచేయుచున్న అంగన్వాడి టీచర్లకు స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లి



నందు "జ్ఞాన జ్యోతి" ఆరు రోజుల శిక్షణ కార్యక్రమము ప్రారంభించబడింది. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు.. ఎం తిరుమల దాసు మరియు KRSVV అప్పారావు లు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి .శ్రీలక్ష్మి హాజరై ప్రార్థనతో ..కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ శిక్షణ కార్య క్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి నారు. ఈ శిక్షణ కార్యక్రమం నకు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ గా మండల విద్యాశాఖ ఉపాధ్యాయిను లు వై .శ్రీదేవి,మహాలక్ష్మి మరియు కే నీరజ మరియు ఐసిడిఎస్ నుంచి ఎమ్ విజయలక్ష్మి,ఎమ్ శశికళ మరియు బి.విజయశాంతి లు ఈ శిక్షణ కార్యక్రమం కు రిసోర్స్ పర్సన్ లు గా వ్యవహరిస్తారు. అంగన్వాడి కార్యకర్తలు అందరికీ పూర్వ ప్రాథమిక విద్య యొక్క విశిష్టతను తెలియజేస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో అంగనవాడిలలో నమోదైన విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రయత్నం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని రాబోయే విద్యా సంవత్సరం నుండి అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుమల దాసు,అప్పారావు మరియు ల క్ష్మీ తొలుత జ్యోతి ప్రజ్వాలన కావించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ఈకార్యక్రమం యొ క్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగలక్ష్మిహాజరైనారు.

## బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయండి

**2025-26 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్



జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, కెనరా బ్యాంక్ రీజనల్ హెడ్ సుశాంత్ కుమార్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. వెంకటరమణ, కేడీసీసీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరులో కొంతమేర ప్రగతి సాధించారని... పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని కూడా మార్చి 15వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పిఎంఈజిపి, ముద్ర లోన్స్ తదితర పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నారని నిర్దేశిత లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చేతివృత్తుల వారికి శిక్షణ ఇస్తున్నామని సంబంధిత వ్యక్తులందరికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ బిసి రుణాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నిటినీ పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలన్నారు. 5 లక్షల యూనిట్ల మంజూరు కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అర్హత సాధించకపోతే రెండు లేదా మూడు లక్షలకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బ్యాంకర్లను సూచించారు. నాబార్డ్ ద్వారా 2025-26 సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.

# రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి : ఏవో రాజారావు

**గోపాలపురం ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** మండలంలోని రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. మంగళవారం దొండపూడి, రాజం పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ,ఉద్యాన, మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యం లో రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించారు. ఏవో రాజారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పథకాలకు, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరి అని సూచించారు . రైతులు ఆధార్ కార్డు, పొలం వివరాలను రైతు సేవా కేంద్రం లో వ్యవసాయ సహాయకులకు అగ్రీ స్టాక్ పోర్టల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్కు లింకు మొబైల్ నెంబర్ కు వచ్చిన ఓటీపీ, బయోమెట్రిక్ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. నమోదు తదుపరి గ్రామ రెవెన్యూ అధికారి, తహసిల్దారు వివరాలను తనిఖీ చేసి ఆమోదిస్తారు అన్నారు. ఎవరికీ ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని అన్నారు. రైతుకు గ్రామాలలో పొలం




ఉన్నప్పటికీ ఒక గ్రామంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సరిపోతుందని సూచించారు. పీఎం కిసాన్ కు 19వ విడత నిధులు జమ కావడానికి ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి మార్చి 25వ నా టి కి రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఉద్యాన శాఖ విస్తరణ అధికారి వివేక్ మాట్లాడుతూ రాయితీ పై సూక్ష్మ సేద్య ప రికారాలు ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రసాయనాలు తగ్గించి రైతులు వ్యవసాయం చెయ్యాలని, పంటల యాజమాన్యం లో కషాయాలు ప్రాధాన్యతను రైతులకు తయారీ విధానాన్ని నేర్పుతామని దుర్గాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ ఉద్యాన సిబ్బంది మంగతాయారు, బిందు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గవర్నరు వారికి ఆహ్వానం



**శ్రీశైలం (దేవస్థానం )ఫిబ్రవరి 18సూర్య న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు పలువురు ప్రము ఖులను ఆహ్వానించడం జరుగు తోంది. ఈ సందర్భంగా రోజు మంగళవారం రోజు దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారిని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో గవర్నరువారికి వేదాశీర్వచనంతో పాటు శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేయడం జరిగింది.

## కోగిలతోట విద్యుత్ సబ్స్టేషన్ లో అక్రమంగా ఉన్న సబ్ ఆపరేటర్లను వెంటనే తొలగించాలి

**రిక్రూట్మెంట్ ఆధారంగా సబ్ ఆపరేటర్లను నియమించాలని డిఆర్ఓ కు వినతి - డివైఎఫ్ఐ**

**హొళగుంద ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** మండలంలోని కోకిల తోట విద్యుత్ సబ్ స్టేషన్ లో అక్రమంగా ఏ రిక్రూట్మెంట్ లేకుండా నియమించిన సబ్ ఆపరేటర్లను వెంటనే తొలగించాలని అలాగే రిక్రూట్మెంట్ ద్వారా అధికారికంగా సభా ఆపరేటర్లను



నియమించేలా చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నాగేష్ మంగళవారం డిఆర్ఓ వెంకటలక్ష్మికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కోకిల తోట విద్యుత్ సబ్స్టేషన్లో అక్రమంగా నియమించుకున్న సబ్ ఆపరేటర్లను వెంటనే తొలగించాలని ఆలూరు సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా గతంలో కమ్మరచేడు నగరడోనా చిప్పగిరి హాలహర్వి నెరనికి చింతకుంట సబ్ స్టేషన్లలో సబ్ ఆపరేటర్ పోస్టులను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజాప్రతినిధుల సిఫారసులతో లక్షల రూపాయలు దండుకొని నియమించారని అన్నారు. అందులో విద్యా అర్హతలు సరిగా లేక నకిలీ సర్టిఫికెట్లతో వచ్చిన వారికి కూడా ఉద్యోగాలు ప్రజాప్రతినిధుల సిఫారసుతో ఇచ్చారని అన్నారు. గతంలో ఇదే అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల గురించి ఓ పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి విచారణ చేసి నకిలీ సర్టిఫికెట్ తో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించారని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎక్కడైనా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పరంగా ప్రభుత్వ అనుమతులు ఆదేశాలతో ఉద్యోగాలు ఇస్తారని అయితే ఇక్కడ మాత్రం అడ్డగోలుగా ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా సబ్ ఆపరేటర్ల ఉద్యోగాలను అనుభవం లేని వారికి ఇస్తూ నిజంగా విద్యార్థులు కలిగిన వారికి అన్యాయం చేస్తున్నారని వారు ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై శాఖా పరమైన చర్యలు చేపట్టి వాస్తవాలను పరిశీలించి నిజమైన అర్హత గల అభ్యర్థులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని వారు డిఆర్ఓ వెంకటలక్ష్మికి సూచించారు. దీనికి స్పందించిన డిఆర్వో వెంకటలక్ష్మి డివైఎఫ్ఐ నాయకులు ఇచ్చిన వినతిని పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ

**ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరం: బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 18సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొడ్డులు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా ఏడాది నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచిత ంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అయన సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్య





క్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నా రు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, డాక్టర్ వనజా, రామసేన సిబ్బంది, తొరం తేజ, వెంకన్న, రాము, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులు ఇచ్చిన... హామీలను నెరవేర్చాలని పోస్టు కార్డుల ఉద్యమం

**మహబూబాబాద్ ఫిబ్రవరి 18 సూర్య న్యూస్:** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ని పోస్టాఫీసు కార్యాలయంలో పోస్టు కార్డుల ఉద్యమం మంగళవారం చేపట్టారు. బయ్యారం మండల



ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు బయ్యారం మండలం (టియుఎఫ్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ ఉద్యమకా రుల ఫోరం ఈనెల 18 నుండి తలపెట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా మండలం ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ల ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వన్నం రామారావ్,ఉపాధ్యక్షులు మీసాలవెంకటయ్య,కోశాధికారి కాసం ఉప్పల్ రెడ్డి,కార్యదర్శి,భీమనపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


## రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతాం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**


**నంద్యాల ఫిబ్రవరి 18 సూర్య న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం త్వరలో రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనిరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాం రెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపు సభ్యులు బాధ్యతగా వ్యవహరించుకుంటే డబ్బులు గోల్ మాల్..!

**ఆత్రేయపురం ఫిబ్రవరి 18సూర్య న్యూస్ :** డ్వాక్రా పొదుపు సంఘాల గ్రూపు సభ్యులు బాధ్యత లేకుంటే మీ డబ్బులకు మీరే కారకులు అవుతారు. ప్రభుత్వాలు మహిళ అభివృద్ధి చెందిందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ బ్యాంకుల నుండి తక్కువ వడ్డీ రుణాలు ప్రవేశపెడుతూ ఉంటుంది. అలాగే కొత్త ప్రభుత్వాలు హామీలు నెరవేర్చడం కోసం ఇచ్చిన హామీలు భాగంలో డ్వాక్రాలో తీసుకున్న రుణం మాఫీ చేస్తూ ఉంటాయి. ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది గ్రూపులను మెయింటినెన్స్ చేసేవారు డబ్బులు గోల్మాల్ చేయడం కట్టిన సొమ్ముకు రసీదులు లేకుండా వారిని మభ్యపెట్టడం జరుగుతుంది. తరువాత మా డబ్బులు పోయాయంటూ రోడ్డుకి ఎక్కి లబోదిబో అంటున్నారు. గ్రూపు సభ్యులు తెలివిగా వ్యవహరించకపోతే ప్రభుత్వాలు చేస్తున్న రుణమాఫీ సొమ్మును కూడా స్వాహా చేస్తున్నారు. ఇటీవల ర్యాలి గ్రామంలో ఒక గ్రూపు డబ్బులు గోల్ మాల్ అయ్యాయంటూ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి రావడంతో సమస్య పరిష్కరించాలంటూ ఏపీవో గంగాధర్ కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది. వెంటనే పరిష్కరిస్తానంటూ ఏపీవో గంగాధర్ చెప్పిన రోజులు గడవడంతో కోనసీమ జిల్లా కలెక్టర్ దృష్టికి ఆ గ్రూపు సభ్యులు సమస్య తీసుకెళ్లినట్లు సమాచారం, కలెక్టర్ ఆదేశాలతో సంబంధించిన అధికారులతో ఏపీవో గంగాధర్



మీటింగ్ ర్యాలీ గ్రామంలో ఆ గ్రూపు సభ్యుల ఒకరి ఇంటి వద్ద ఏర్పాటు చేసి ఆ సమస్య పరిష్కరించారు. అయితే ఇటువంటి వివాదాలు ర్యాలి గ్రామంలో చాలా జరిగాయి. జరుగుతున్న గ్రూపు సభ్యులు బాధ్యతగా ఉండకపోవడమే, గ్రూపులకు డబ్బులు ఇప్పించి మధ్య ఉన్న వ్యక్తులు ఆటలు సాగుతున్నాయని కొంతమంది మహిళలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చెప్పేదేమిటంటే బ్యాంకు నుండి రుణం పొందిన వారు, డ్వాక్రా మహిళలు ఒకరిపై ఆధారపడకుండా ప్రతి నెల ప్రతి ఒక్కరు ఒకరిగా లోన్



తీసుకున్న డబ్బులు కడితే కట్టిన సొమ్ము ఎంతో వివరంగా తెలుస్తుందని అంటున్నారు. ఎందుకంటే చాలా డ్వాక్రా మహిళల గ్రూపుల్లో డబ్బులు గోల్మాల్ అవ్వడం మళ్లీ పంచాయతీలు జరగడం చాలా చూస్తున్నామని, గ్రూపు సభ్యులు బాధ్యతగా వ్యవహరించి వాళ్ల కడుతున్నా రసీదులు చూసుకుంటూ ఎప్పటికప్పుడు బ్యాంక్ పాస్ పుస్తకంలో ప్రింటు వేయించుకోవాలని సూచిస్తున్నారు.